




ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
16
సోమవారం 1 జనవరి 2018



కొత్త సంవత్సరంలోకి

కోటి ఆశలతో..!

కాలచక్రం గిర్రున తిరిగిపోయింది. పాత క్యాలెండర్‌లో 12 పేజీలూ మారిపోయాయి. కొత్త క్యాలెండర్ వచ్చేసింది. గతించిన కాలాన్ని, అది చేసిన గాయాలను మరచి నూతన సంవత్సరాని కి జిల్లా ప్రజానీకం కోటి ఆశలతో స్వాగతం పలికింది. కొత్త ఏడాదిలోనైనా తమ ఆశలు ఫలించాలని, ఆకాంక్షలు నెరవేరాలన్నదే అందరి కోరిక. కరువుదీరా వర్షాలు కురవాలని రైతన్నలు.. నిత్యావసరాల ధరలు అందుబాటులో ఉండాలని, శాంతిభద్రతలు మరింత మెరుగుపడాలని సామాన్యులు.. కారిడార్ల సాకారం కావాలని, పారిశ్రామిక అభివృద్ధి పరుగులు తీసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని నిరుద్యోగులు, కొత్త పీఆర్సీ రావాలని ఉద్యోగులు... అందరి మదిలో ఎన్నో ఆశలు.

- కరువుతీరా వర్షాలు కురవాలి
- పరిశ్రమలు రావాలి.. ఉపాధి పెరగాలి
- నిత్యావసర ధరలు అదుపులో ఉండాలి
- శాంతి భద్రతలు మరింత మెరుగవ్వాలి
- ఉద్యోగులకు వేతన సవరణ జరగాలి..



- వివరాలు 2లో..



రాష్ట్రంలో ప్రతి మున్సిపల్ స్కూలుకు

40 కంప్యూటర్లు

- పునఃప్రారంభం నాటికి ఏర్పాటు
- దుగరాజపట్నం కెనాల్‌కు 2.5 కోట్లు మంజూరు
- గూడూరు చెరువు సుందరీకరణకు రూ.1.5 కోట్లు
- పక్షుల పండుగకు రూ.6 కోట్ల మంజూరు
- అధికారుల సమీక్షలో మంత్రి నారాయణ వెల్లడి
- కండలేరు ద్వారా 274 చెరువులు నింపుతాం
- 70 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం

10 లో..

స్వర్ణ టోల్‌ప్లాజాలో

సురేష్‌రెడ్డి వీరంగం

- పాస్‌లు అడిగినందుకు సిబ్బందిపై దౌర్జన్యం
- టోల్‌ప్లాజా గేట్లు, కౌంటర్ అద్దాలు ధ్వంసం
- సురేష్‌రెడ్డి,మరో ఏడుగురిపై కేసులు నమోదు

వివరాలు మెయిన్‌లో..

సురేష్‌రెడ్డి వస్తే గేటు తీయరా!.. ఏందిరా వాడిని అడిగేది.. గేట్లు విరగ్గొట్టి పదండి.. నెల్లూరు సమీపంలోని స్వర్ణ ప్లాజా వద్ద బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి సృష్టించిన హడావుడి చివరికి పోలీసు కేసుల నమోదు వరకు వెళ్లింది. ఆయనపైనా, ఆయన అనుచరులు ఏడుగురిపైనా వెంకటాచలం పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.







• అతి బుల్లి క్యాలెండర్

ఈ చిత్రంలో చూపుతున్నది 2018 క్యాలెండర్. ఇందులో వింతే ముంది అంగడిలో ఎక్కడైనా దొరుకుతుంది కదా అనుకోకండి. అగ్గి పెట్టెలో పట్టేంత క్యాలెండర్ భారత దేశంలో ఏ అంగడి లోనూ దొరకదు. మండలంలోని యాచవరానికి చెందిన సూక్ష్మశిల్పి రాము ఆచారి ఈ బుల్లి క్యాలెండర్‌ను రూపొందించాడు. ఆంగ్ల సంవత్సరానికి కానుకగా అగ్గిపెట్టెలో అంటే 4సెం.మీ పొడవు, 3.5 సెం.మీ వెడల్పు బుల్లి క్యాలెండర్‌ను తయారు చేసి పాఠకులకు శుభాకాంక్షలు తెలిపాడు. వారం రోజుల్లోనే బుల్లి క్యాలెండర్‌ను తయారు చేసినట్లు రాము తెలిపాడు.

- మనుబోలు

నో విషెస్....

నో గిఫ్ట్స్

» పోలీసులకు ఎస్పీ ఆదేశాలు

నెల్లూరు (క్రైం) డిసెంబరు 31: నూతన సంవత్సరం సందర్భంగా పోలీసుశాఖలో సిబ్బంది ఎవరూ కూడా అధికారులకు శుభాకాంక్షలు (విషెస్) చెప్పడం, గిఫ్టులు అందించడం లాంటివి చేయకూడదని ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. సెట్ కాన్ఫరెన్స్‌లో జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలంటూ ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలోని సిబ్బంది తమ అధికారుల ఇళ్లకు వెళ్ల డం, శుభాకాంక్షలు చెప్పడం లాంటివి చేయకూడదని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వేడుకల పేరుతో జరిగే కార్యక్రమాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు, మద్యం తాగి రోడ్లపై తిరు గుతూ ప్రజలను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

గంగపట్నంలో విశేషపూజలు

గంగపట్నం చాముండేశ్వరి ఆలయంలో ఆదివారం భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఆదివారం సంవత్సరం చివరి రోజు కావడంతో అమ్మవారికి పొంగళ్లు పెట్టి నైవేద్యం అర్పించారు. పలు ప్రాంతాల నుంచి వ్యక్తులు ఈ కార్యక్ర మాలకు హాజరై ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. అమ్మవారికి పూలంగిసేవ, అభిషేకాలతో పాటు విశేషంగా అలరించారు.

- ఇందుకూరుపేట

కోలాహలంగా..

హ్యాపీ న్యూ ఇయర్!

» నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం

» సంబరాలు చేసుకున్న యువత

» చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 31: 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి ప్రజానీకం సంబరాలు అంబరాన్నంటాయి. అర్ధరాత్రి సరిగ్గా 12 గంటల సమయానికి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొంటూ.. రోడ్లపైకి వచ్చి వచ్చేపోయే వారిని అభినందిస్తూ ఉల్లాసంగా గడిపారు. పల్లెలు, పట్ట ణాలనే తేడాలేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రజలు హ్యాపీ న్యూ ఇయర్ అని శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంతో చిం దులు వేశారు. ప్రధానంగా నెల్లూరు నగరంలో నూతన సంవత్సరాది వేడుకలు కోలాహలంగా సాగాయి. యువత అర్ధరాత్రి 12గంటల సమయంలో నగరంలో ప్రధాన కూడళ్లలో కేకులు కట్‌చేసి ప్రజలకు పంచిపెడుతూ హంగామా చేశారు.

ఈ సందర్భంగా నగరమంతా బాణాసంచా వేడుకల పేలుళ్లు, హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువకులు బైక్‌లపై తిరుగుతూ చేసిన సందడి మిన్నంటింది. రాత్రి 10 గంటల నుంచి అన్ని చర్చిల్లో నూతన సంవత్సరం రాక సందర్భంగా లోక కళ్యాణ కోసం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. బిషప్ హౌస్‌లోని సెయింట్ జోసఫ్ చర్చిలో బిషప్ డాక్టర్ ఎండీ ప్రకాశం ఆధ్వర్యంలో నూతన సంవత్సర ప్రార్ధనలు జరిగాయి. క్రీస్తు ప్రభువు కరుణా కటాక్షాలతో లోకంతా శాంతియుతంగా వర్ధిల్లాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని నగరంలోని అన్ని హోటళ్లలో న్యూ ఇయర్ పార్టీలు ఉత్సాహ భరితంగా జరిగాయి. కొన్ని హోటళ్లలో కుటుంబాలు పాల్గొనగా, మరికొన్ని హోటళ్లలో కేవలం యువత పాల్గొని సంబరాలు చేసుకున్నారు.



రైతన్న సంక్షేమమే ధ్యేయం



జిల్లా ప్రజలు, అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు. కొత్త సంవత్సరంలో రైతన్న సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం. జిల్లాలో సాగులో ఉన్న ప్రతి ఎకరాను పండించి రైతన్నల కష్టాలు తీర్చేలా కృషి చేస్తాం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా జిల్లా సమగ్రాభివృద్ధి సాధించేలా సహకరిస్తాం.

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి

కొత్త సంవత్సరంలోకి

కోటి ఆశలతో..!

» పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలి

» నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగాలి

» ఉద్యోగులకు పే రివిజన్ కమిటీ వేయాలి

» నిత్యావసర ధరలు అందుపులో ఉండాలి

» శాంతి భద్రతలు మరింత మెరుగవ్వాలి

నెల్లూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కొత్త సంవత్సరం.. కొత్త ఆశలు.. సరికొత్త ఆలోచనలు. 2017కు వీడ్కోలు పలికి.. ఉప్పొంగే ఉత్సాహంతో 2018లోకి అడుగుపెట్టాం. గత ఏడాది ఎదురైన నిరాశలు, సమస్యలను అధిగమించి ఈ కొత్త ఏడాదిలోనైనా తమ ఆశలు ఫలించాలని, ఆకాంక్షలు నెరవేరాలన్నదే అందరి కోరిక. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అన్నదాతలు, నిత్యావసరాల ధరలు ఏడాది పొడవునా అందుబాటులో ఉండాలని, శాంతిభద్రలు మరింత మెరుగుపడాలని సామాన్యులు, పారిశ్రామిక అభివృద్ధి పరుగులు తీసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని నిరుద్యోగులు, సకాలంలో కొత్త పీఆర్సీ వేయాలని ఉద్యోగులు... అందరి మదిలో ఎన్నో ఆశలు.

గడిచిన కాలాన్ని నెమరు వేసుకుంటూ.. కోటి ఆశలతో 2018కి స్వాగతం పలుకుతున్న జిల్లా ప్రజల ఆశలు, ఆకా ంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ఇటు పాలకులు, అటు అధి కారులపై ఉంది. అన్ని వర్గాల ప్రజానీకం ఆశలు నెరవేరాలంటే పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు కొత్త సంవత్సరంలో పూర్తి చేసేందుకు కృషి జరగాలి. కరువును జయిస్తూ కొత్త ప్రణాళికలతో రైతన్నలకు భరోసా కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలి. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కోస్టల్ ఎంప్లాయీస్ జోన్, పారిశ్రామిక కారిడార్లు కార్యరూపం దాల్చాలి. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లే ఉద్యోగులు మరింత ఉత్సాహంగా పనిచేసేలా వారు ఎదురుచూస్తున్న పే రివిజన్ కమిషన్‌ను ఈ ఏడాది అయినా వేయాలి.

ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చింది. జిల్లాలో కోస్టల్ ఎంప్లాయీమెంట్ జోన్ ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్య తీర్చాలన్నది ఆలోచన. దీంతోపాటు



ఎస్ఈజెడ్‌లు, సెజ్‌లు ఇప్పటికే కార్యరూపం దాల్చాయి. మరోవైపు పలు పారిశ్రామిక కారిడార్లు మన జిల్లా మీదుగానే వెళ్తాయని పాలకులు ప్రకటిస్తున్నారు. ఈ ప్రకటనలన్నీ రానున్న కొత్త సంవత్సరంలో అమలైతే 2 లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుంది. అందుకనే రానున్న కొత్త సంవత్సరంపైనే నిరుద్యోగ యువత కోటి ఆశలు పెట్టుకుంది. పారిశ్రామిక ప్రగతిలో పరుగులు పెడుతున్న జిల్లాలో విమానాశ్రయం, రోడ్ల విస్తరణ, నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైను, కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో నడిచే పథకాలన్నీ పూర్తి చేయాల్సి ఉంది. జిల్లాలో 60 శాతం మంది ప్రజలు వ్యవసాయ ఆధారంగానే జీవనం చేస్తున్నారు. రెండేళ్లుగా వీడని వర్షాభావం



వెంటాడినా ఈసారి కొద్దిపాటి వర్షాలకు జిల్లాలో సుమారు ఏడు లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. సోమశిల, కండలేరులో ఉన్న నీటిని సర్దుబాటు చేసి ప్రతి ఎకరా పండించాలని ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుంది. ఈ ప్రణాళికను నూరుపాళ్లు అమలుచేసి ప్రతి ఎకరాను పండించి రైతు కళ్లల్లో ఆనందం నింపాల్సి ఉంది. అలాగే సంగం, నెల్లూరు బ్యారేజీలను ఈ ఏడాది అయినా పూర్తి చేయాలని రైతన్నలు ఆకాంక్షిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యోగులకూ పలు కోరికలున్నాయి. 11వ పే రివిజన్ కమిషన్ వేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించలేదు. కొత్త సంవత్సరంలోనైనా పే రివిజన్ కమిషన్ వేసి తమను ఆదుకోవాలని ఉందని వేతన జీవులు కోరుతున్నారు. విద్య, వైద్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న జిల్లా ప్రజలకు కొత్త సంవత్సరంలో అవన్నీ అందుబాటులోకి వచ్చి మెరుగైన సేవలు అందాలి. ప్రతి మనిషి ప్రశాంత జీవనం చేయాలంటే పోలీసు వ్యవస్థ మరింత పటిష్ఠంగా పని చేయాలి. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతో పోలీసులు అడుగులు వేస్తోన్న నేపథ్యంలో రానున్న కాలంలో ఇవన్నీ మరింత ప్రజలకు చేరువయ్యే విధంగా పోలీసు శాఖ వ్యవహరించాలి. శాంతిభద్రలు అదుపులో ఉండాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రహిత పాలన రావాలని, ధ లు అందుబాటులో ఉండాలని, సాగించాలని సామాన్యులు కోరుకుంటున్నారు. ఇవన్నీ కార్యరూపం దాల్చేలా ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి సహకరించి జిల్లానుంచి అవినీతిని పారదోలేలా చర్యలు తీసుకోవాలి. నూతన సంవత్సరంలో ఈ ఆకాంక్షలన్నీ నెరవేరాలని, జిల్లా మరింతగా అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షిద్దాం.

వసుధైక కుటుంబంగా వర్ధిల్లాలి

● బిషప్ డాక్టర్ ఎండి ప్రకాశం

నూతన సంవత్సరం అంటే... క్యాలెండర్‌లో పేజీలు తిరగేయడం, గడియారంలో ముల్లు తిరగడం వలన వచ్చేది కాదు. మన జీవితాల్లో ఎప్పుడైతే మార్పు వస్తుందో, మనము మన సమాజం సమగ్రాభివృద్ధి సాధించి, శాంతితోనూ ఐక్యతతోనూ అందరం కలిసి మెలసి వసుధైక కుటుంబంగా జీవించగలమో అప్పుడే నూతన సంవత్సరం మనం చూడగలము. ఈ నూతన సంవత్సరంలో అందరం కలిసి మెలసి దేశభక్తి, దైవభక్తులతో బాధ్యతగల పౌరులుగా ముందుకు సాగాలి. ఈ కొత్త ఏడాదిలో దేశం, రాష్ట్రం, మన జిల్లాలో గొప్ప అభివృద్ధి పనులు జరిగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడిపేలా ప్రభువు అందరికీ ఆశీస్సులు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. సమస్త ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు.



- నెల్లూరు మేత్రాసనం బిషప్ డాక్టర్ ఎండి ప్రకాశం







నెల్లూరులో కొనుగోలు దారులతో కళకళ లాడుతున్న ట్రంకురోడ్డు, సండే మార్కెట్, కేక్స్ దుకాణాలు



నూతన సంవత్సర శుభాకాంక్షలు

2018 HAPPY NEW YEAR!

కష్టసుఖాలలో పార్టీకి వెన్నంటి నడిచే నిగర్వి...
నిత్యం అభివృద్ధినికాంక్షించే నిరంతర శ్రామికుడు...
సి.ఎం. చంద్రబాబునాయుడు మాటే శిరోధార్యంగా
నడిచే నారాయణుడు...
అమరావతి నిర్మాణ రూపకల్పనలో నిత్య కృషీవలుడు...
పేదల కోసం దేశంలోనే అత్యంత నాణ్యంగా
నెల్లూరునగరంలో 43 వేల ఇళ్ళు నిర్మిస్తున్న పేదల పెన్నిధి...
మున్సిపల్ స్కూళ్లలో పేద పిల్లలకు
కార్పొరేట్ విద్య అందిస్తున్న విద్యానేత్త...
అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలందరికి
చేర్చాలని వారి అభ్యున్నతికోరే పొంగూరు...
కష్టేఫలే సిద్ధాంతంతో నడుస్తూ...
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలకు
వన్నె తెస్తున్న నాయకుడు...
నెల్లూరు నగర ప్రజల చిరకాల కోరిక భూగర్భ డ్రైనేజీ,
తాగునీటి పథకం కోసం **రూ.1100 కోట్లు** ఖర్చుపెడుతున్న
అపర భగీరదుడు... అన్నింటికన్నా
నెల్లూరును స్మార్ట్‌సిటి, సుందరనగరంగా తీర్చిదిద్దుతున్న

మాన్యశ్రీ డాక్టర్ పొంగూరు నారాయణ గారు

రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖమాత్యులకు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి

శుభాకాంక్షలు...

మీ...

ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి

నెల్లూరు నగర నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్



వాడవాడలా 'కొమ్మి' ఫ్లెక్సీలు

చేజర్ల, డిసెంబర్ 31: కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యానాయుడు ఫ్లెక్సీలు మండలంలోని ప్రధానకూడళ్లలో ప్రత్యక్షమయ్యాయి. కొమ్మి సొంత మండలం కావడంతో ఆయన అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. టీడీపీలో చేరుతారనే ప్రచారం ఉన్నా ఫ్లెక్సీలు వేసిన వారంతా వైసీపీ వారే.

శ్రీ దుర్గామల్లేశ్వరాలయంలో అన్నదానం

ఆత్మకూరు డిసెంబరు 31: కామిరెడ్డిపాడుకు సమీపంలోని కొండల మధ్య ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లికి చెందిన రాఘవేంద్ర జూనియర్ కాలేజి కరస్పాండెంట్ కేతావేణుగోపాల్‌రెడ్డి, విష్ణుప్రియ దంపతులు, వారి కుమారులు వివేకానందరెడ్డి, రోహిత్‌రెడ్డి, కుటుంబసభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

ఈ సందర్భంగా పూజారి రామావర్జుల మాట్లాడుతూ నూతన సంవత్స వేడుకలను పురష్కరించుకుని సోమవారం ఆలయంలో ప్రత్యేక నూజలు, భక్తులకు అన్నదానం ఆలయ ధర్మకర్త బుట్టి భారతమ్మ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్య క్రమంలో కామిరెడ్డిపాడు దత్తత స్వీకర్త బీ .వెంకటేశ్వర్లు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమిపై సమీక్ష

ఆత్మకూరు, డిసెంబరు 31: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడివో కార్యాలయ సమావేశమందిరంలో మండల టాస్క్‌ఫోర్స్ అధికారి ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమంపై మండలస్థాయి అధికారులతో సమీక్ష జరుగుతుందని ఇన్‌చార్జ్ ఎంపీడీవో కే శ్రీనివాసరావు తెలిపారు. కావున అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు

ఆత్మకూరు డిసెంబరు 31: నియోజకవర్గంలోని పలు ఆలయాలు, మసీదులు, చర్చిలు నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబయ్యాయి. పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, అలఘునాథస్వామి, శివాలయం, సాయిబాబా మందిరం, కాశీనాయన ఆశ్రమం, కన్యకాపరమేశ్వరి, అభయాంజనేయస్వామి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. నూతన సంవత్సరం సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

దుకాణాలు కళకళ

నూతన సంవత్సరం వేడుకలకు కొత్తదుస్తుల కోసం ప్రజలు దుకాణాలకు పరుగులు తీశారు. పట్టణంలో వస్త్ర, ఫ్యాన్సీ దుకాణాలు ప్రజలతో కళకళలాడాయి. ప్రజల కొనుగోళ్లతో వస్త్ర, ఫ్యాన్సీ దుకాణాలు కళకళలాడాయి. విద్యార్థులు, యువకులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు కానుకలు, కేక్‌లు, స్వీట్లు, పండ్లు, పూలమాలలు కొనుక్కునేందుకు దుకాణాల వద్ద బారులు తీరారు.

ఆత్మకూరును అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడమే లక్ష్యం: ఆనం



ఆత్మకూరులో కేక్‌ల కొనుగోలుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్

ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తామని మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తా. ప్రధానం గా సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తా. అడుగులేస్తాం. ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరు కుంటూ నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేస్తున్నా.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి : గౌతమ్

ఆత్మకూరు నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలకు మా వంతుగా సహకరిస్తామని ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉండాయి. అనంతరం రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు వ్యవ హరించాలి. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వరాలు సిద్ధించాలని కోరుకుంటూ నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మని ఆయన పేర్కొన్నారు.

భట్రాజు సంక్షేమ సంఘ సమావేశం

వింజమూరు, డిసెంబరు 31: మండల పరిధిలోని కాటేపల్లిలో ఆదివారం భట్రాజు సంక్షేమ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.సీతారామరాజు మాట్లాడుతూ కులధ్రువీకరణ పత్రాలు ఇచ్చే విషయంలో రెవెన్యూ అధికారులు ఇబ్బందులు పెడితే పరిష్కరించాలన్నారు. సొసైటీ రుణాల గ్రౌండింగ్ వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షుడిగా బ్రహ్మయ్య, అధ్యక్షుడిగా వెంకటరామరాజు, ఉపాధ్యక్షుడిగా సంజీవరాజు, కార్యదర్శిగా పెంచలరాజు, సహాయ కార్యదర్శిగా భాస్కరరాజు, కోశాధికారిగా శ్రీనివాసరాజు, మహిళా కార్యదర్శిగా రాజ్యశ్రీదేవి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుబ్బరామరాజు, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉదయగిరికి ఎమ్మెల్యే బొల్లినేని రాక

ఉదయగిరి రూరల్, డిసెంబరు 31: స్థానిక శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు సోమవారం ఉదయగిరికి వస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ దుగ్గిబోయిన వెంకటస్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడంతోపాటు కేక్ కట్ చేయడం జరుగుతుందన్నారు.

మధ్యవర్తుల బరితెగింపు

- ఇసుక మట్టికి కంటే అధిక డిమాండ్
- ట్రాక్టర్ లోడు రూ. 1,500
- ఇష్టారాజ్యంగా ఇటుకల మట్టి తరలింపు
- చోద్యం చూస్తున్న అధికారులు
- జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు

సంగం, డిసెంబరు 31: ఇటుకల మట్టికి బుచ్చిరెడ్డిపాళెంలో మంచి డిమాండ్ ఉంది. అక్కడ మట్టి అందుబాటులో లేదు. దీంతో ఒక ట్రాక్టరు మట్టిలోడు రూ. 1500 పలుకుతుంది. దీన్ని ఆసరా చేసుకున్న కొందరు అక్రమార్కులు బట్టీలకు మట్టి తరలించే మధ్యవర్తులుగా అవతారమెత్తారు. వీరి దృష్టి మట్టి నిల్వలు ఉన్న సంగం మండలంపై పడింది. ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమంగా పగలురాత్రి తేడాలేకుండా యంత్రాలతో తరలించి జేబులు నింపుకుంటున్నారు. అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీసు అధికారులు నిమ్మకునీరెత్తినట్లు తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో మధ్యవర్తుల ఇటుకబట్టీలకు మట్టి తరలింపు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.

మండలంలోని మక్తాపురం, సిద్ధీపురం, పడమటిపాళెం తదితర ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తుల భూములతోపాటు, ప్రభుత్వ, ఇరిగేషన్ కాలువల పొర్లుకట్టల్లో ఇటుకలకు ఉపయోగించే మట్టి విస్తారంగా ఉంది. ఈ మట్టిపై బుచ్చిరెడ్డిపాళెంలోని బట్టీలకు మట్టి తరలించే మధ్యవర్తుల కన్ను పడింది.ఇటుకల మట్టి తరలింపునకు తగిన సెస్ చెల్లించి రెవెన్యూ, మైనింగ్‌శాఖల అనుమతు తీసుకోవలసి ఉంది. కాని అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రైవేటు భూముల్లోనే కాకుండా ప్రభుత్వ, కాలువ పొర్లుకట్టల మట్టిని కొల్లగొడుతు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టుతున్నారు. వ్యాపార నిమిత్తం మట్టి తరలిస్తున్నారు కాబట్టి ప్రైవేటు భూముల్లోనైనా సెస్ చెల్లించాల్సిందే. కాని మధ్యవర్తులు అటు రెవెన్యూ, ఇటు పోలీసులను లోబరుచుకొని ఇష్టారాజ్యంగా విలువైన మట్టిని కొల్లకొట్టుతున్నారు. అక్రమ మట్టి తరలింపును అరికట్టాల్సిన అధికారులు మాముళ్ల మత్తులో నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడంతో అక్రమార్కులు బరితెగిస్తున్నారు. కాలువల రక్షణ కోసం ఏర్పాటు చేసిన కాలువ గట్టును తవ్వి మట్టిని తరలిస్తున్నారు. మట్టి తరలిస్తే పొలాల్లో కలుపుకోచ్చునని సమీప పొలాల రైతులు సైతం ఈ అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారు.

ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన ఓ మధ్యవర్తి పల్లిపాలెం రహదారి పక్కన కనిగిరి ప్రధాన కాలువ గట్టును ఎక్స్‌వేటర్‌తో ట్రాక్టర్లకు మట్టిని లోడు చేసి తరలిస్తున్నారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వీఆర్‌వో మట్టి తరలింపు అడ్డుకోవడంతో మట్టి ట్రాక్టర్లు ఉడాయించాయి. అంతటితో ఆగకుండా డబ్బులు డిమాండ్ చేశారని ఆ మధ్యవర్తి వీఆర్‌వోపై పోలీసులకు ఫిర్యాదు చేసి అడ్డుకున్నందుకు ఎదురుదాడికి దిగారు. ఈ సంఘటన జరిగి 12-00 లకు కాక ముందే అదే మధ్యవర్తి మళ్లి మండలంలోని మక్తాపురంలో 20 ట్రాక్టర్లు పెట్టి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలింపు చేపట్టారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న సంగం ఎస్ఐ సంఘటనా ప్రదేశానికి వెళ్లగా ఆ సమాచారం ముందుగానే తెలసుకుని అక్కడి ట్రాక్టర్లు, యంత్రం ఎస్ఐ వచ్చేలోపు పరారైయ్యాయి. దీన్ని బట్టి చూస్తే అక్రమార్కులకు ఎంత నెట్‌వర్క్ ఉందో అర్థమవుతుంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమార్కుల ఆటకట్టించాలని పలువురు కోరుతున్నారు.



లోడింగ్ కోసం బారులు తీరిన ట్రాక్టర్లు



ట్రాక్టర్‌కు మట్టి లోడ్ చేస్తున్న ఎక్స్‌కవేటర్

5న నియోజకవర్గస్థాయి మెగా టాలెంట్ టెస్ట్

వింజమూరు, డిసెంబరు 31: శ్రీవివేకానంద యువజన సంఘం, ఆర్‌కే ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మండలంలోని చాకలకొండలో ఈనెల 5వ తేదీన నియోజకవర్గస్థాయి మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి తెలిపారు. 6-10 తరగతుల సిలబస్, కరెంట్ అఫైర్స్, జీకే 10 ప్రశ్నలకు అబ్జెక్టివ్ టైప్‌లో పరీక్ష నిర్వహిస్తామన్నారు. కేవలం ప్రభుత్వ ఉన్నత, ఆదర్శ, కేజీబీవీ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు బృందంగా పాల్గొనవచ్చన్నారు. ప్రతిభ చాటిని వారికి ప్రథమ బహుమతికి రూ.5,116లు, ద్వితీయ బహుమతిగా రూ.3,116లు, మూడో బహుమతిగా రూ.2,116 లు ఇస్తామన్నారు.

7న రెడ్డి జన సంక్షేమ సంఘ విస్తృత సమావేశం

వింజమూరు, డిసెంబరు 31: ఈనెల 7వ తేదీన రెడ్డిజన సంక్షేమ సంఘ విస్తృతస్థాయి సమావేశం స్థానిక గోనుగుంట రామయ్య కల్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ మండల అధ్యక్షుడు బయ్యపురెడ్డి కేశవులు రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలకు చెందిన రెడ్డిజన సంఘ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాస్త మెరుగు పడిన మిర్చి ధరలు

అనంతసాగరం, డిసెంబర్ 31: మిర్చి ధరలు ఆదివారం ధర కాస్త పెరిగాయి. ఇటీవల మిర్చి మనుము రూ.80ల నుంచి రూ.100ల వరకు పలుకుతుండగా ఆదివారం రూ.110లకు కొన్ని ప్రాంతాల్లో మిర్చి కొనుగోలు చేశారు. రూ.110ల ధర కూడా తమకు గిట్టుబాటు కాదని, రూ.150ల నుంచి రూ.200ల వరకు మిర్చి ధరలు పెరిగితే పెట్టుబడులైనా వస్తాయని రైతులు అంటున్నారు.


తూకం వేస్తున్న మిర్చి బస్తా

నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు

చేజర్ల, డిసెంబర్ 31: మండలంలోని యువత నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక బస్టాండ్‌కూడళ్లలో ఉన్న దుకాణాలు, స్వీట్లు షాపులు కిక్కిరిశాయి. అర్ధరాత్రి తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొనేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు.

అనంతసాగరంలో...

అనంతసాగరం, డిసెంబర్ 31: అనంతసాగరం, సోమశిల ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు యువకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతసాగరంలో కేక్‌షాపులు కిక్కిరిశాయి. కొత్త దుస్తులు కొనుగోలు చేసేందుకు వస్త్రదుకాణాలు జనంతో నిండాయి. నూతన సంవత్సర వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

ఏఎస్‌పేట, డిసెంబర్ 31: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హార్ట్ సొసైటీ సభ్యులు తెలిపారు. ఆదివారం వారు హసనాపురంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలు, తాగునీటి బోరు, తదితర ప్రదేశాల్లోని పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు దోమలు ప్రబలకుండా, పిచ్చిమొక్కలు పెరగకుండా కెమికల్ స్ప్రేయింగ్ చేశారు. ప్రస్తుత సీజన్‌లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ సొసైటీ సభ్యులు శ్రీహరి, మోహన్‌కృష్ణ, జగదీష్, బాలాజీ, యఛేంద్ర, అనీల్, పవన్, రమేష్, శ్రీను, వినయ్ పాల్గొన్నారు.

జన్మభూమిలో పాల్గొననున్న ఆనం

చేజర్ల, డిసెంబర్ 31: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంగళవారం మండలంలోని పెళ్లేరు, ఆదురుపల్లి పంచాయతీల్లో జరిగే గ్రామసభలకు ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, టీడీపీ రాష్ట్రప్రధానకార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొంటారని మండల టీడీపీ కన్వీనర్ మోదేపల్లి నవకృష్ణచౌదరి పేర్కొన్నారు. ఈ గ్రామసభలకు మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనాలని ఆయన కోరారు.

ఉన్నవి వెలగవు.. కొత్తవి రావు!

- గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల తీరు
- మరమ్మతులకు గురైతే చీకటే
- సంక్రాంతికైనా వెలిగేనా..?

మర్రిపాడు, డిసెంబరు 31: గ్రామ పంచాయతీల్లో వీధిదీపాలను వెలుగులు పెంచేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకంటున్నా ఏమాత్రం గ్రామాల్లో దీపాలు వెలుగులు చూసిన పాపానపోలేదు. కొన్ని సందర్భాల్లో వీధిలైట్లను ఏర్పాటు చేసినా అవి కాస్త మరమ్మతులకు గురైతే చీకటే తప్ప పట్టించుకొనే నాధుడే కనిపించడంలేదు. కనీసం సంక్రాంతికైనా వెలుతురు వస్తుందా లేదా అని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మర్రిపాడు మండలంలో 24 గ్రామ పంచాయతీలకు గానూ 46 గ్రామాలు ఉన్నాయి. వాటిలో కూడా పలు బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలు అనేకం. అయితే ప్రస్తుతం గ్రామ పంచాయతీ కాదు కదా ఏ కాలనీలోనూ వీధి దీపాలు వెలగని పరిస్థితి కనిపిస్తుంది. మండలంలోని 24 పంచాయతీల్లో దాదాపుగా సగం పైన కనీసం వీధిలైట్లు రెండేళ్ల నుంచి వేసిన దాఖలాలు లేవు. దీంతోపాటుగా అసలు వీధిలైట్లకు నోచుకోని గ్రామాలు వున్నా యంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. హిందు వులకు అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి. కనీసం ఈ పండుగకైనా వీధిలైట్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు చీకటిలోనే జీవించాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి వీధిలైట్లను ఏర్పాటు చేయాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.


వీధి దీపం లేని స్తంభం

వీధిలైట్లు బిగించి రెండేళ్లు



తమ గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేసి రెండేళ్లు అవుతుంది. అప్పటి నుంచి చీకట్లోనే వుంటున్నాం. పలు మార్లు అధికారులకు తెలియజేసినా ఫలితంలేదు.

- పెద్దిరెడ్డి, ఇస్కపల్లి

వీధి వెలుగులకు నోచుకోలేదు



గ్రామంలో వీధిలైట్లకు నోచుకున్న పాపాన పోలేదు. ఇష్టానుసారంగా ఏదొక సమయంలో వేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ఎవరికి చెప్పినా పట్టించుకోవడంలేదు.

- మస్తాన్‌రెడ్డి, పాత అల్లంపాడు

పంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలిస్తాం



ఈ సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే తగు చర్యలు తీసుకొని పంచాయితీ సెక్రటరీలకు ఆదేశాలిచ్చి వీధిలైట్లను ఏర్పాటు చేస్తాం. వాటికి సంబంధించి ప్రత్యేకంగా నిధులు వున్నాయి. తప్పకుండా సంక్రాంతికి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

- చంద్రశేఖర్, మర్రిపాడు ఎంపీడీవో

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

సంగం, డిసెంబరు 31: మండలంలోని అన్నారెడ్డిపాళెంలో దువ్వూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుశాఖ వారి ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ పొదుపు మహిళలకు బ్యాంకు కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు రుణాలను సక్రమంగా వినియోగించుకుని తిరిగి వాయిదాల రూపంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్ర వాణి, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


కళాజాతా నిర్వహిస్తున్న కళాకారులు

రిజర్వాయర్‌లో చేపలు పట్టవద్దు..

సంగ, డిసెంబరు 31: మండల పరిధిలోని క నిగిరి రిజర్వాయర్‌లో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సంగం ఎస్‌ఐ వేణు ఆదివా రం హెచ్చరించారు. మత్స్యశాఖ ఇటీవల కనిగి రి రిజర్వాయర్‌లో చేపల పిల్లలు వదిలారు, దీంతో మత్స్యకారులు చేపల వేటకు దిగకుండా చర్యలు చేపట్టాలని మత్స్యశాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్‌ఐ వే ణు ఆదివారం వంగల్లు, దువ్వూరు, జంగాలకం డ్రిక, గాంధీజనసంఘం గ్రామాల నుంచి రిజర్వాయర్‌లోకి చేపల వేటకు వెళ్లే మత్స్యకారుల తో మాట్లాడారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు చేపల వేటకు వెళ్లవద్దని ఆయన ఆదేశించారు.

రాజవోలులో ముస్లిం యువకుల శ్రమదానం

ఏఎస్‌పేట, డిసెంబర్ 31: మండలంలోని రాజవోలు గ్రామ 7వ వార్డులో పలు వీధులు గుంతలమయంగా ఉన్నాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వార్డు మెంబరు కరిముల్లా చొరవ తీసుకుని ముస్లిం యువకులతో ఆదివారం వీధులకు మట్టి తోలించి చదును చేయించారు. యువకులు ఉత్సాహంగా శ్రమదానంలో పాల్గొన్నారు. గ్రామాల్లో యువకులు శ్రమదానానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, కరిముల్లా, ఖాదర్, మస్తాన్, రషీద్, బాబు, చాంద్ బాష, తదితరులు పాల్గొన్నారు.


వీధిలో మట్టిని చదును చేస్తున్న యువకులు

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఉదయగి రూరల్, డిసెంబరు 31: సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామాల్లో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ ఎన్.ప్రభాకర్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సంక్రాంతి పేరిట గ్రామాల్లో ఆసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే ఆటోడ్రైవర్లు తమ ఆటోలకు నెంబర్లు వేయించుకొని ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్పలు

వరికుంటపాడు, డిసెంబరు 31: మండలంలోని పలు గ్రామాల్లోని అయ్యప్ప మాలధారులు ఆదివారం స్థానిక కోదండరామస్వామి ఆలయంలో ఇరుముడి కట్టించుకుని శబరిమలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్పలు గ్రామ పురవీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగింపు వెళ్లారు.

వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా రియాజ్

ఉదయగిరి రూరల్, డిసెంబరు 31: మండల మైనారిటీ వైసీపీ ప్రధాన కార్యదర్శిగా గండిపాళెంకి చెందిన షేక్ రియాజ్‌ను నియమించినట్లు మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన పదవికి వన్నెతెస్తానని, క్షేత్రస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. రియాజ్‌కు పదవిపై మండల వైసీపీ నాయకులు వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్‌రజాక్, పీ వెంకటేశ్వర్లు, ఆర్ తిరుపతి, గౌస్‌మొహీద్దీన్ హర్షం వ్యక్తం చేశారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన

అనంతసాగరం, డిసెంబర్ 31: మండలంలోని 24 గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ కమతం శోభ తెలిపారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. అయితే అధికారులు, నాయకులు కార్యక్రమానికి నామమాత్రంగా హాజరుకావడంతో సమావేశం కూడా మొక్కుబడిగా సాగింది. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, విషజ్వరాలు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ శోభ, ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. అనంతరం ఉపాధి పథకం ద్వారా మండలంలో జరుగుతున్న అభివృద్ధిలపై ఏపీవో దయానంద్ వివరాలు తెలియజేశారు. పశుసంవర్ధక, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య, ఆరోగ్యం, విద్యారంగాలపై సంబంధిత అధికారులు నివేదికలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శోభ

తెల్లరాయి వాహనం స్వాధీనం


పోలీసుస్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం వాహనం

చేజర్ల, డిసెంబర్ 31: మండలం నుంచి అక్రమంగా తరలిస్తున్న తెల్లరాయి వాహనాన్ని ఆదివారం మైనింగ్‌శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని పలు గ్రామాల నుంచి తెల్లరాయి తరలిస్తున్నారన్న సమాచారంతో తనిఖీ చేపడుతున్న క్రమంలో చిత్తలూరు గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న తెల్లరాయి వాహనాన్ని పట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు.

వాహనాన్ని పోలీసుస్టేషన్ అప్పగించినట్లు తెలిపారు. ఇకపై అక్రమంగా తెల్లరాయి రవాణా చేపడితే చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.





రైల్లో నుంచి పడి ఒకరికి తీవ్రగాయాలు

పరిస్థితి విషయం

బిట్రగుంట, డిసెంబరు31: బిట్రగుంట ఎల్‌సీ గేటు నెంబర్ 143 దక్షిణాన రైలుపట్టాల పక్కన ముళ్లకంపలో ఓ ప్రయాణికుడు తీవ్ర గాయాలతో పడి ఉండడం గమనించిన స్థానికులు 108కు సమాచారాన్ని అందించారు. ఈఎన్‌టీ అశోక్, పైలెట్ శివకుమార్, మరో ఈఎన్‌టీ ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స చేసి కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. 108 సిబ్బంది తెలిపిన వివరాల మేరకు క్షతగాత్రుడి పేరు కృష్ణమూర్తిఅని ఊరు రామేశ్వరమని చెప్పారన్నారు.


క్షతగాత్రుడికి చికిత్స చేస్తున్న 108 సిబ్బంది

ఆటో బోల్తా: ఆటోబోల్తా పడి నలుగురికి గాయలయ్యాయి. దినసరి కూలీలు పని ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడ్డ వారు బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీకి చెందిన కిషోర్, శీనుకు ఎక్కువ గాయాలు కాగా వీరికి పథమ చికిత్సచేసి కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

అందరూ ఆర్థికంగా బలపడాలి



జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2018లో ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలి. అందరూ ఆర్థికంగా బలపడినప్పుడే రాష్ట్రం బలంగా ఉంటుంది. టీడీపీ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను ఆర్థికంగా బలవంతులను చేసేందుకు కృషి చేస్తాం. నెల్లూరు నగరంలో ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటాం.

- పొంగూరు నారాయణ,
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి



విద్యుదాఘాతంతో ఒకరి మృతి

తోటపల్లిగూడూరు, డిసెంబరు 31 : రొయ్యల చెరువు వద్ద ఏరియేటర్లు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. వెంకన్నపాళెం పట్టపుపాళెం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన అచ్చెంగారి బాబు (50) రొయ్యల చెరువు వద్ద ఏరియేటర్లు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తక్షణ చికిత్స కోసం స్థానికులు నగరానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శివకృష్ణారెడ్డి తెలిపారు.









ముగిసిన క్రికెట్ శిక్షణ శిబిరం

నెల్లూరు (క్యాంపస్), డిసెంబరు 31 : అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు వీఎస్‌యూజట్టు వైజాగ్‌లోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జనవరి మూడవ తేదీ నుంచి జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల దక్షిణ మండల క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు వీఎస్‌యూ జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణ శిబిరం ఆదివారంతో ముగిసింది. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఈ జట్టు సభ్యులకు ఆదివారం వీఎస్‌యూ ప్రాంగణంలో క్రీడా దుస్తులు, స్పోర్ట్స్ షూలు అందచేశారు. కార్యక్రమంలో వీఎస్‌యూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఎం చంద్రమోహన్, పీడీ రవింద్రబాబు పాల్గొన్నారు.



చెన్నైకు 'గంగ' విడుదల

రాపూరు, డిసెంబరు 31: కండలేరు జలాశయం నుంచి చెన్నై వాసుల దాహార్తి తీర్చేందుకు తెలుగుగంగను ఆదివారం విడుదల చేశారు. ఇప్పటికే కండలేరు జలాశయం నుంచి నెల్లూరు, చిత్తూరు జిల్లాల ప్రజల తాగు, సాగునీటి కోసం తెలుగుగంగను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. చెన్నైలో తాగునీటి ఎద్దడి నెలకొనింది. దీంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలుగుగంగను విడుదల చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. అందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో తెలుగుగంగ ఇంజనీర్లు సత్య సాయి గంగకాలువకు విడుదల చేస్తున్న నీటి సామర్థ్యాన్ని పెంచి 2200క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సత్య సాయి గంగకాలువలో గంగ 125వ కిలోమీటరు వరకూ వెళ్లింది. సోమవారానికి గంగ రెడ్‌హిల్స్‌లోని పూండి రిజర్వాయర్‌కు చేరుకుంటుందని డ్యాం ఈఈ సురేష్‌బాబు తెలిపారు. జలాశయంలో ఆదివారానికి 17.442 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. జలాశయం నుంచి 2,550 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

సర్వేజనా సుఖినో భవంతు



సర్వేజనా సుఖినోభవంతు. అందరూ బాగుండాలి. మనమూ బాగుండాలి అన్న ఆలోచనతో అందరం నడుద్దాం. నూతన సంవత్సరంలో నాయకులు, అధికారులు, ప్రజలు సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి దిశగా నడుపుతాం. కొత్త ఆలోచనలు, కొత్త ప్రణాళికలతో ఇది సాధిస్తాం.

- రేవు ముత్యాలరాజు,
జిల్లా కలెక్టర్



'కోన' కిటకిట

పెంచలకోన క్షేత్రం ఆదివారం రాత్రే భక్తులతో కిటకిటలాడింది. జనవరి ఒకటిన నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లూ చేయడం లేదని దేవాదాయశాఖాధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. భక్తులు మాత్రం పెద్ద సంఖ్యలో కోనకు చేరుకున్నారు. శ్రీవారి ఆలయం క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిశాయి. రాపూరు ఆర్టీసీ బస్టాండులో కోనకు వెళ్లే బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడిపోయాయి. కోనలో ఎక్కడ చూసినా జనసందోహంతో నిండిపోయింది.

- పెంచలకోన (రాపూరు)



ఏకే కండ్రిక చెరువుకు సాగునీరు విడుదల

మండలంలోని ఏకే కండ్రిక చెరువుకు సాగు నీరు విడుదల చేశారు. బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక ఆయకట్టు రైతులు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని సీఆర్‌డీఏ సభ్యులు బీద మస్తాన్‌రావు దృష్టికి శనివారం తీసుకుపోవడంతో అధికారులతో మాట్లాడి ఆదివారం సాగునీరు టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఎస్వీపీఎం మెయిన్ వద్ద నీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీదేవి, ఏఈ చంద్రమౌళి, నీటి సంఘం నాయకులు రమణయ్య, బాలమస్తానయ్య, రైతులు కొండపనాయుడు, దయాకర్, తదితరులు ఉన్నారు.

- బిట్రగుంట



అమ్మో.. చలి

చలి పులి వణికిస్తోంది. పగలు ఎండ కాస్తున్నా చలిగాలులు మాత్రం తగ్గడం లేదు. సాయంత్రం 4గంటల నుంచి ఉదయం 8గంటల వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. పొగమంచు వీడడం లేదు. రాత్రి 7గంటలకే దుకాణాలు మూత పడుతున్నాయి. బజారు వీధి నిర్మానుష్యంగా మారుతోంది. చలికి తట్టుకోలేక పట్టణంతో పాటు గ్రామాల్లో కూడా చలిమంటలు వేసుకుంటున్నారు. స్వెట్టర్లు, మఫ్లర్లు, మంకీ క్యాప్‌లు, చెవుల క్యాప్‌లు ధరించి తిరుగుతున్నారు. చలి ఎక్కువగా ఉండడంతో వ్యాపారులు ఉన్ని దుప్పట్లను (రగ్గులు) బండ్ల మీద పెట్టి విక్రయిస్తున్నారు.

- రాపూరు

ఉత్తరకాలువ పొడిగింపులో

నిర్మాణ జాప్యం

- ఏటా రూ.100 కోట్లపైన పంటనష్టం
- ఒక్క ఏడాది పంటతో కాలువ నిర్మాణం పూర్తి
- కాలువ పనులు ప్రారంభించి పదేళ్లు

కావలి, డిసెంబరు 30 : మెట్ట ప్రాంతానికి వరప్రసాదిని అయిన సోమశిల ఉత్తర కాలువ పొడగింపులో జాప్యం కారణంగా రైతులు భారీగా నష్టపోతున్నా పాలకులు, అధికారుల్లో చలనం లేదు. ఒక ఏడాది పంట తో కాలువ నిర్మాణం పూర్తి చేయవచ్చు. పదేళ్లుగా కాలువ నిర్మాణపనులు పూర్తికాకపోవటంతో రైతాంగం ఏ మేరకు నష్టపోతున్నారో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సోమశిల ఉత్తరకాలువ పొడిగింపు నిర్మాణ వ్యయం రూ. 95 కోట్లు. కాంట్రాక్టర్ 23 శాతం లెస్‌తో టెండర్ వేయటంతో దాని నిర్మాణ వ్యయం రూ. 73 కోట్లు మాత్రమే. కాని నిర్మాణపనుల జాప్యం కారణంగా ప్రతి ఏటా రైతులు పంట నష్టపోయేది. రూ. 100 కోట్ల పైనే.

● 10 ఏళ్ల కిందట పనులు ప్రారంభమైనా..

మెట్టప్రాంతాలైన కలిగిరి, ఏఎస్‌పేట, జలదంకి, దగదర్తి, కొండాపురం మండలాల్లో 40వేల ఎకరాలకు నేరుగా, 18,500 ఎకరాలకు చెరువుల కింద మొత్తం 58,500 ఎకరాలకు సోమశిల నీరు ఇచ్చేవిధంగా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో సోమశిల ఉత్తర కాలువను గుడిపాడు దగ్గర 73వ కిలోమీటర్ నుంచి రాళ్లపాడు రిజర్వాయర్ వరకు 33 కిలోమీటర్లు పొడగిస్తూ రూ. 95 కోట్ల అంచనా వ్యయంతో 2007లో టెండర్ పిలిచారు. కాంట్రాక్టర్ 23 శాతం లెస్‌తో ఆ టెండర్‌ను దక్కించుకున్నారు, 2007 మే 18న అగ్రిమెంట్ చేసుకున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని అగ్రిమెంట్‌లో ఉంది. దాని ప్రకారం 2009కి పనులు పూర్తి చేసి ఆ కాలువ ద్వారా నీరు పారించాల్సి ఉంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పదేళ్లు పూర్తి కావస్తున్నా ఇంకా కాలువ నిర్మాణం పూర్తి కాలేదు. కాలువ పొడవునా 50 స్ట్రక్చర్‌లు ఉండగా వాటిలో ఇంకా రెండు నిర్మాణమే చేపట్టలేదు. ప్రస్తుతం కలిగిరి సమీపంలోని శ్రీకొలను డిస్ట్రిబ్యూషన్ వరకు గత ఏడాది నీరిచ్చారు.



శ్రీ కొలను సమీపంలో బెడ్‌లెవల్ తక్కువగా కనిపిస్తున్న కాలువ

అప్పటి నుంచి ఏడాది గడిచినా కాలువ నిర్మాణంలో ఎలాంటి పురోగతి కనిపించలేదు. కలిగిరి దగ్గర ఉన్న జిర్రావారిపాలెం వద్ద వంతెన నిర్మా ణం చేపట్టే విధ ంగా కాలువ డిజైన్‌లో ఉండగా అధికారులు కొన్ని సాంకేతిక కారణాలు చూపి దానిని రద్దు చేశారు. దీంతో జిర్రావాపాలెం వాసులు వంతెన కడితేనే ఇక్కడ కాలువనే తవ్వ నిస్తామని అడ్డు తగలటంతో అక్కడ నిర్మాణం ఆగిపోయింది. రైతులు ఉదయగిరి ఎమ్మెల్యేకు తమ గోడు వినిపించుకోగా ఆయన చొరవ తీసుకుని ఇటీవల అక్కడ కాలువను ఎక్స్‌క వేటర్‌తో తవ్వించి ప్రజలు రాకపోకలకు ఆటం కం లేకుండా తాత్కాలికంగా పైపులు వేయించటంతో అక్కడ సమస్య తాత్కాలికంగా తొలగిపోయింది.



క్రాకుటూరు డిస్ట్రిబ్యూషన్ వద్ద బెడ్‌లెవల్ తక్కువగా పూడిపోయి ఉన్న కాలువలు

● డిజైన్ ప్రకారం లేని బెడ్‌లెవల్

కాలువ నిర్మాణంలో జాప్యంతోపాటు డిజైన్ ప్రకారం బెడ్‌లెవల్ తీయకపోటంతో నీరు ముందుకు సాగటం లేదు. కొన్నిచోట్ల 2 నుంచి మూడు మీటర్లు బెడ్‌లెవల్స్ తీయకుండా వదిలేయడంతో పూడి పోయిందని పలువురు రైతులు చెబుతున్నారు. శ్రీకొలను డిస్ట్రిబ్యూ షన్ నుంచి కిందకు అక్కడక్కడ 11 చోట్ల కాలువ బెడ్‌లెవల్స్ తక్కువగా ఉన్నాయి. కొండాపురం మండలం ఉప్పులూరు వద్ద వంతెన నిర్మాణం చేపట్టలేదని గ్రామస్థులు కాలువ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. వాస్తవంగా రైతులకు భూపరిహారం కూడా చెల్లించలేదు. దీంతో 600 మీటర్లు కాలువ నిర్మాణం ఆగింది. ఈ విషయం ప్రభు త్వం దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. రైతులకు పరిహారంపై హామీ ఇచ్చి కాలువ తవ్వేందుకు ప్రయత్నాలు చేస్తున్నా అక్కడ ప్రజలు ముందు వంతెన నిర్మించాలని పట్టుపడుతున్నారు. అక్కడ 600 మీటర్లు కూడా పూర్తి గా రాతినేల కావటంతో దానిని తవ్వేందుకు అధికారులు, ఎమ్మెల్యే బొల్లినేని ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేస్తున్నారు. ఈ సీజన్‌కు ఉప్పుటేరు వరకు సోమశిల నీరు పారించాలనే పట్టుదలతో ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు.

● ఐదేళ్లలో రూ. 500 కోట్లమేర పంటనష్టం

ఉత్తరకాలువను 2009లోపు పూర్తి చేయకపోయినా మరో మూడేళ్ల కలుపుకుని 2012కు పూర్తి చేసి ఉన్నా ఐదేళ్ల నుంచి వస్తున్న వరుస కరువుల నుంచి రైతులు బయటపడేవారు. చివరిలో ఒకటి రెండు తడులు నీరు తగ్గటంతో రైతులు భారీగా నష్టపోయారు. ఈ ఐదేళ్లలో కనీసం రూ. 500 కోట్ల మేర రైతులకు నష్టం జరిగింది, కాలువ పొడగింపునకు అంచనా వ్యయం రూ.95 కోట్లు కాగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఐదేళ్లలో రైతులు రూ. 500 కోట్లకు పైన నష్టపోయారు.

నిధులొచ్చేనా.. నీరు పారేనా ?

- అసంపూర్తిగా చవటపల్లి రిజర్వాయర్ పనులు
- అయోమయంలో అన్నదాతలు

చేజర్ల, డిసెంబరు 31 మెట్టప్రాంతాల రైతులను ఊరిస్తున్న చవటపల్లి రిజర్వాయర్ పనులు నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ఇదేమని ప్రశ్నిస్తే ఇప్పటికే అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టామని, ఒక్క రూపాయి బిల్లుకూడా మంజూరు కాలేదని, బిల్లులు మంజూరైతేనే పనులు చేస్తామని గుత్తేదారులు తెగేసి చెబుతున్నారు. కేవలం మెట్టప్రాంతాల్లోని 5,000 ఎకరాలకు పైగా నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టు అర్ధాంతరంగా ఆగిపోవడంతో మెట్ట రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి.

కలువాయి, పొదలకూరు, చేజర్ల మండలాల రైతులకు ఈ రిజర్వాయర్ పూర్తయితే మెట్ట మాగాణి అవుతుంది. అయితే నిధులున్న సమయంలో గుత్తేదారు పనుల ఆలస్యంతో బిల్లుల మంజూరు కాలేదు. రాష్ట్ర విభజన నేపథ్యంలో నిధులు అంతంతమాత్రంగా విడుదలైన క్రమంలో కనీసం రిజర్వాయర్ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. మొదట్లో కాస్తంత జోరుగా సాగినా, అనుకున్న స్థాయికి పనులు చేరేలోపే బిల్లులు మంజూరు నిలిచిపోయింది. కలువాయి మండలంతో పాటు చేజర్ల మండలంలోని చిత్తలూరు, ఆదురుపల్లి, వావిలేరు, పొదలకూరు మండలంలోని కొన్ని గ్రామాలకు ఈ రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా నీరందించేందుకు అనుకూలంగా పనులు చేపట్టారు. ప్రజాప్రతినిధులు పట్టించుకుంటే తిరిగి పనులు మొదలవుతాయన్న ఆశాభావాన్ని అన్నదాతలు వ్యక్తం చేస్తున్నారు.



చిత్తలూరు వద్ద అర్ధాంతరంగా ఆగిపోయిన చవటపల్లి రిజర్వాయర్ పనులు

పదేళ్లుగా నిరీక్షణ



పదేళ్లుగా కాలువ వస్తుందని ఎదురు చూస్తూనే ఉన్నాం. రిజర్వాయర్ పూర్తయి కాలువ నిర్మాణాలు చేపడుతారేమోనని ఏటా ఆశిస్తునే ఉన్నాం. నిరీక్షణ తప్ప రిజర్వాయరు పూర్తికాలేదు.

-పెంచలయ్య

గుత్తేదారు నిర్లక్ష్యం



నిధులున్నపుడు గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోనే బిల్లులు మంజూరు కాలేదు. అప్పట్లో సరిగా పనులు చేసి ఉంటే త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యేవి.

- రామకృష్ణ, చేజర

కూలీలుగానే ఉన్నాం



కొన్నేళ్లుగా కాలువ వస్తుందని బతుకు ఇస్తుందని ఎదురు చూస్తున్నాం. కాలువ వస్తే ఉన్న కొంత మెట్టభూమి మాగాణి పొలంగా మారుతుందనుకున్నా. అయితే ప్రస్తుతం కాలువ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంతో కూలీ పనులు చేసుకోక తప్పడం లేదు.

- రమణయ్య

సంధానకర్తలుగా సాధికార మిత్రలు

సీతారామపురం, డిసెంబరు 31: గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందుకు ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రను ఏర్పాటు చేసింది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వీరు పనిచేయనున్నారు. ఇప్పటికే జిల్లాలోని 22,927 మంది మిత్రలను అధికారులు ఏర్పాటు చేశారు. వారందరికి అన్ని మండల కేంద్రాల్లో ఈనెలాఖరు వరకు శిక్షణ ఇవ్వనున్నారు. జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమంలో సాధికారమిత్రలు పనిచేసేందుకు సూచనలు, సలహాలు ఇచ్చి ఏర్పాట్లు చేస్తున్నారు. సమాజంపై సేవాభావం ఉన్నవారినే ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియచేసేందుకు వీరు దోహదపడనున్నారు. పొదుపు సంఘాల వారికి ప్రాధాన్యం కల్పించారు.

● ప్రభుత్వ పథకాల ప్రచారం

సాధికారమిత్రలు ప్రభుత్వం చేపడుతున్న 40 రకాల పథకాలపై అవగాహన కల్పిస్తారు. చంద్రన్నబీమా, చంద్రన్న పెళ్లికానుక, ఎన్టీఆర్ భరోసా పింఛన్, పసుపుకుంకుమ, ప్రవాసాంధ్ర భరోసా బీమా, ఉన్నతి జీవనోపాధులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, కాపు సంక్షేమ శాఖ, అల్పసంఖ్యాక వర్గం, మైనారిటీ కార్పొరేషన్, బ్రాహ్మణ సంక్షేమం, శిశు సంక్షేమం, రుణమాఫీ, వ్యవసాయ, ఉద్యానవన సేవలు, ఎన్టీఆర్ జలసిరి, పండ్లతోటల పెంపకం, మత్స్యశాఖ, సాగునీరు, ఆరోగ్య సంక్షేమం, నీరు-చెట్టు, గ్రామ పంచాయతీ సేవలు, గృహ నిర్మాణం, విద్యుత్ రంగం, బాలికా సాధికారిత, విద్యారుణాలు, మద్యం నియంత్రణ, ప్రజా పంపిణీ వ్యవస్థ, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల తదితర పథకాలపై అన్ని కుటుంబాలకు సాధికారక మిత్రలు క్షేత్రస్థాయిలో వివరిస్తారు.



శిక్షణ పొందుతున్న సాధికార మిత్రలు

- **జిల్లాలో 22,927 మంది ఎంపిక**
- **ఒక్కొక్కరికి 35 కుటుంబాల బాధ్యత**
- **సమస్యల వివరాల సేకరణ, పథకాల అమలే లక్ష్యం**

● సాధికారమిత్ర బాధ్యతలు

సాధికారమిత్ర తనకు ఎంపిక చేసిన 35 కుటుంబాల ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి వారి స్థితిగతులను అర్థం చేసుకోవాలి. ప్రభుత్వ పథకాలను అన్ని కుటుంబాలకు తెలియచేసి వాటి వివరాలను నివేదిక రూపంలో అధికారులకు అందచేయాలి. ప్రభుత్వ పథకాలు పొందని వారికి వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించాలి. కేటాయించిన కుటుంబాల్లోని ముఖ్యమైన సమస్యలు గుర్తించి ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. నిరాశనిస్పృహాలున్న వారిలో ప్రేరణ కలిగించి ఆత్మవిశ్వాసం చూపాలి. కుటుంబాల్లోని ప్రతి మహిళ నెలకు కనీసం రూ.10 వేలు ఆదాయం పొందేలా వారి జీవనోపాధులను ప్రోత్సహించాలి.

పొదుపు మహిళలకు బాధ్యులు

జిల్లాలోని 8,02,445 లక్షల కుటుంబాలకుగాను 22,927 మంది సాధికారమిత్రలను ఎంపిక చేశాం. ప్రతి 35 కుటుంబాలకు ఒక పొదుపు సంఘ మహిళను బాధ్యులని చేస్తున్నాం. వారందరికి శిక్షణ ఇచ్చి జన్మభూమి నుంచి విధుల్లోకి పంపేలా రంగం సిద్ధం చేశాం.

- లావణ్యవేణి, డీఆర్‌డీఏ పీడీ

● స్పందించాల్సిన సమస్యలు

సొంత ఇంటికి నోచుకోక అద్దె గృహంలో ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వానికి తెలియచేయాలి. మరుగుదొడ్ల బిల్లులు రాకపోయినా, అర్హత ఉండి పింఛన్ మంజూరు కాకపోయినా, రేషన్‌కార్డులో రేషన్ పంపిణీ జరగకపోయినా, ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు అడిగినా, గృహింస జరిగినా, విష వ్యాధులు వ్యాపించినా, బాల్య వివాహాలు జరుగుతున్నా, విద్యుత్ సమస్యలు, రోడ్లు, మురికి కాలువలు, వైద్యం అందకపోయినా, బాల కార్మికులు కంటపడినా తక్షణమే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి.

పూర్తిస్థాయి శిక్షణ



ఉదయగిరి ఏరియా పరిధిలోని సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, ఉదయగిరి, వింజమూరు, మర్రిపాడు మండలాల్లో ఉన్న 71,330 కుటుంబాలకు 2038 మంది సాధికార మిత్రలను ఎంపిక చేశాం. వారందరికి ఆయా కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తున్నాం. ఇకనుంచి వారి ద్వారానే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తాం.

- రత్నమ్మ, వెలుగు ఏరియా కోఆర్డినేటర్, ఉదయగిరి

మహిళా రక్షణ చట్టాలను
నీరు గారుస్తున్నారు

- **మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి**

కావలి,డిసెంబరు 31: మహిళల రక్షణకోసం ఎన్నిచట్టాలను తీసుకొచ్చినా ఆచరణలో ప్రభుత్వం నీరు కారుస్తోందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విజయ పేర్కొన్నారు. కావలి సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య కావలి నియోజకవర్గ కమిటీ సమావేశం జరిగింది. మండల కార్యదర్శి ఆర్ ఉమ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విజయ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల మహిళలకు రక్షణలేదని ప్రభుత్వం మహిళా చట్టాలను సక్రమంగా అమలుపరచి వారికి రక్షణ కల్పించాలన్నారు. సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు కే వినోదిని మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. దాడులకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసార సాధనాల ద్వారా మహిళలను అశ్లీలంగా చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును అమలు పరచాలని ఆమె కోరారు. సీపీఐ కావలి నియోజక వర్గ కార్యదర్శి డేగా సత్యం మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు వచ్చినా వారిపై జరుగుతున్న దాడులు, వేధింపులను అరికట్టడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారన్నారు. అనంతరం కావలి నియోజకవర్గ సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు.

తీరనున్న జలదంకి ప్రజల తాగునీటి సమస్య

- **నేడు ఎస్ఎస్ ట్యాంకుకు శంకుస్థాపన**

జలదంకి, డిసెంబరు31: జలదంకి మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు చిన్నక్రాక వద్ద నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకు పైపులైన్ పనులకు సోమవారం ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు శంకుస్థాపన చేయనున్నారు. రూ. 10 కోట్లతో నిర్మాణం చేసే పనులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రారంభించనున్నారు. ఈ పైపులైన్ నిర్మాణం పూర్తయితే మండలంలోని అన్ని వాటర్ ట్యాంకులకు నేరుగా శుద్ధి జలాలు చేరి గృహాలకు పంపిణీ కానున్నాయి. శుద్ధి జలాల సమస్య కొత్త ఏడాది మొదటి రోజునే పూర్తి కానుండడంతో మండల ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర కానుకగా ఇవ్వనున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ బృహత్తర కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ పూనూరు భాస్కర్‌రెడ్డి కోరారు.

ఉత్తరకాలువకు లీకేజి బెడద



గౌరవరం వద్ద ఉత్తరకాలువలో భూ మట్టానికి ప్రవహిస్తున్న నీరు

- **అధికారుల పర్యవేక్షణ లోపం**
- **వృథా అవుతున్న నీరు**
- **పట్టించుకోని అధికారులు**

అనంతసాగరం, డిసెంబరు 31: ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలి... వృథాను అరికట్టాలంటూ ప్రభుత్వం ఆదేశిస్తున్నా సోమశిల జలాలు మాత్రం ఉత్తరకాలువ పరిధిలో లీకేజి రూపంలో వృథా అవుతున్నాయి. ఈ ఏడాది మొదటి పంట కోసం సోమశిల నుంచి గత నెల 12వ తేదీన ఉత్తరకాలువకు నీటి విడుదల చేశారు. ఐఏబీ సమావేశంలో తీసు కున్న నిర్ణయం మేరకు సోమశిల ఉత్తరకాలువ పరిధిలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది నిర్ణయం. ఈ మేరకు ఉత్తరకాలువకు 450 క్యూసెక్కుల నీరు కొనసాగు తుంది. అయితే కొన్ని ప్రాంతాల్లో పొర్లుకట్టలు ఎత్తుగా లేకపోవ డంతో కాలువ మట్టానికి నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఈ క్రమంలో కొన్ని చోట్ల లీకేజి రూపంలో జలాలు వృథా అవుతు న్నాయి. సోమశిల ఉత్తరకాలువ పూర్తిసామర్థ్యం తొలుత 380 క్యూసెక్కులు కాగా ఆధునికీకరణ పనుల్లో భాగంగా కాలువ అభివృద్ధి పనులు చేపట్టారు. 96 కిలోమీటర్ల నుంచి సోమశిల ఉత్తరకాలువను ప్రకాశం జిల్లా రాళ్ళపాడు వరకు పొడిగిం చారు. ఈ క్రమంలో 380 క్యూసె క్కులు ఉన్న సామర్థ్యం 750 క్యూసెక్కులకు పెంచారు. ఈ తరుణంలో కొన్నేళ్ళుగా ఉత్తర కాలువ పరిధిలో కాలువ అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే పూర్తి స్థాయి పనులు జరగలేదు. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని చోట్ల కాలువ లైనింగ్ పనులు చేపట్టినప్పటికీ నిర్ణయం తీసు కున్న మేరకు నీటిప్రవాహ సామర్థ్యం కాలువలో ప్రవహించే వెసులుబాటు లేక లీకేజి రూపంలో జలాలు వృథా అవుతున్నాయి. ఉత్తరకాలువ పరిధి లోని గౌరవరం సమీపంలో ప్రధాన రోడ్డు వెంబడే సోమశిల జలాలు లీకేజి రూపంలో పల్లవోలు వాగులో కలుస్తున్నాయి. ఆ ప్రాంతంలో నీటి విడుదలకు ముందు కాలువ అభివృద్ధి పనులు చేసినప్పటికీ లీకేజిని పూర్తి స్థాయిలో నివారించలేక పోయారు. ఈ క్రమంలో 20 నుంచి 30 క్యూసెక్కుల నీరు వృథా అవుతున్నట్లు తెలుస్తుంది. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేవిధంగా ప్రభుత్వం పక్కాగా ప్రణాళికలు చేస్తున్నప్పటికీ నీటి లీకేజి రైతులను ఆం దోళనకు గురి చేస్తుంది. అధికారుల పర్యవేక్షణ లోపం కారణం గానే ఏటా ఇదే ప్రాంతంలో లీకేజి రూపంలో సోమశిల జలాలు వృథా అవుతున్నాయని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర కాలువలో నీటి ప్రవాహం భూమ ట్టానికి కొనసాగుతుండడంతో కాలువకు ఎప్పుడేం ప్రమాదం వస్తుందోనని రైతులు ఆం దోళనకు గురవుతున్నారు.



లీకేజి రూపంలో వృథా అవుతున్న సోమశిల జలాలు

రొయ్యలగుంటలకు నీటి తరలింపునకు ప్రయత్నాలు

సోమశిల ఉత్తరకాలువ నీటిని గౌరవరం సమీపంలో పల్లవోలు వాగు పక్కన ఏర్పాటు చేసిన రొయ్యలు, చేపలగుంటలకు నీరు తరలించేవిధంగా పైపులైను ఏర్పాటు చేసినట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. అనధికారికంగా కొందరు భూస్వాములు ఉత్తరకాలువ నుంచి పైపులు తీసుకుని రొయ్యలు, చేపల గుంటలకు తరలించేలా పనులు చేసినట్లు చెబుతున్నారు. ఇది జలాశయం అధికారులకు తెలిసినా మౌనం వహిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.



భారీగా ఫ్లెక్సీల ఏర్పాట్లు

అల్లూరు పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా అల్లూరు గ్రామంలో భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. రాజకీయపార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలుపుకోవడంతో పాటు పోలేరమ్మ తిరునాళ్లకు స్వాగతం పలుకుతూ ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతుందంటూ స్థానికులు వాపోతున్నారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో తమ నాయకులతో కలిసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని మరికొంతమంది ఉంటున్నారు. ఏది ఏమైనా గ్రామమంతా ఫ్లెక్సీలతో నిండిపోయి ప్రత్యేకతను సంతరించుకుంది.

- అల్లూరు



ముగిసిన జిల్లా వాలీబాల్ పోటీలు

కప్పరాళ్లతిప్ప బౌడన్‌పేట చర్చి క్రీడా మైదానంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీలకు నలుమూలల నుంచి 12 జట్లు హాజరు కాగా నెల్లూరు ఎన్టీఆర్ నగర్‌పై కొత్త బంగారుపాలెం విజయం సాధించింది. పీర్ల మోసే, సంపత్‌ల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కొత్త బంగారుపాలెంకు రూ. 10,116లు గెలుచుకుంది.

- బిట్రగుంట



మౌజైన్‌ను చంపిన వారిని శిక్షించాలి

రాజమండ్రి లాలా చెరువు నూరాని మసీద్‌లో నిద్రిస్తున్న మౌజైన్‌ను అతి కిరాతకంగా కర్రలతో కొట్టి చంపి ఖురాన్ పవిత్ర గ్రంధాన్ని తగులబెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని బోగోలులో ముస్లిం సోదరులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు నూరుద్దీన్, శాంతికి మార్గం ఇస్లాం వ్యవస్థాపకుడు జహీర్ మాట్లాడుతూ మసీద్‌లో కిరాతకంగా మానవత్వం మరిచి వృద్ధుడని కూడా చూడకుండా అఘాయిత్యం చేసిన మానవ మృగాన్ని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు ఐక్యంగా ఇటువంటి దురాగతాన్ని ఖండించాలన్నారు. వైద్యులు చంద్రశేఖర్, నాయబ్ రసూల్, గౌస్, మున్నీర్, ఉమ్మార్, సుబాని, రఫీ, మహ్మద్ ఉన్నారు.

- బిట్రగుంట



• బీచ్‌లో కోలాహలం

ఇందుకూరుపేట మండలం మైపా డుబీచ్‌లో యాత్రికులతో సందడి నెల కొంది. ఏడాది చివరి ఆదివారం జిల్లా లోని పలు ప్రాంతాల నుంచి పర్యా టకులు అధికసంఖ్యలో హాజరై సముద్ర స్నానాలతో పాటు ఆటపాటలతో కాల క్షేపం చేశారు. ఆదివారం కావడంతో పర్యాటకులు అత్యధిక సంఖ్యలో హాజరై ఇక్కడ నూతన సంవత్సరానికి స్వాగ తం పలుకుతూ వేడుకలను నిర్వహిం చుకున్నారు.

- ఇందుకూరుపేట

జడ్పీలో పారదర్శకంగా అభివృద్ధి: జడ్పీ చైర్మన్



నెల్లూరు (బాలాజీ నగర్), డిసెంబరు 31 : జిల్లా పరిషత్ పరిధిలో రాజకీయా లకు అతీతంగా అన్ని పార్టీలను కలుపుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని జడ్పీ చైర్మన్ బొమ్మి రెడ్డి రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఆది వారం జడ్పీ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో విలేఖరులతో మాట్లాడారు. రూ. పది కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్ప టికీ ఉన్న నిధులతోనే ఎన్నో అభివృద్ధి ప నులు చేపట్టామన్నారు. గతంలో జడ్పీకి ఇసుక రీచ్‌లు, ఆర్థిక సంఘాల ద్వారా నిధులు సమకూరేవన్నారు. ప్రస్తుతం అవి జడ్పీకి రావడంలేదన్నారు. ఉన్న జనరల్ ఫండ్స్‌తో 2014 - 15 సంవత్స రంలో 543 పనులు రూ.15కోట్ల వ్యయంతో పూర్తి చేశామన్నారు. అలాగే 2015 - 16లో రూ.9కోట్లతో 900 మంచి నీటి బోర్లను వేశామని చెప్పారు. 2016 - 17లో రూ.90లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు. జడ్పీ పాఠశాలల్లో 22వేల మంది విద్యార్థులకు మార్గదర్శి పుస్తకాలు అందజేశామన్నారు. క్రీడా పరికరాలు, వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చే శామన్నారు. ఎస్సీ, ఎస్టీ మత్స్యకారులకు ఉపకరణాలు, మహిళలకు కుట్టుమి షన్లు అందజేశామన్నారు. గతంలో జడ్పీ ద్వారా ఉద్యోగులకు చెల్లించిన రూ.28 కోట్లను ప్రభుత్వం తిరిగి ఇస్తే జిల్లాలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమా లకు అవకాశం ఉంటుందన్నారు.



నూతన సంవత్సర సైకత శిల్పం

పర్యావరణంపై సైకత శిల్పం

మండలంలోని ఏరూ రు గ్రామానికి చెందిన సైకతశిల్పి మం చాల సనత్‌కు మార్ ఆదివారం గ్రామం లో పచ్చని చెట్లు, నూతన సంవత్సరం సైకత శిల్పాన్ని రూపొందించారు. 2018వ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ మొక్క లను నాటి వాటిని పరిరక్షించుకోవాల న్నారు. అప్పుడే మన ద్వారా భవిష్యత్ తరాలకు మంచి మనుగడ ఉంటుంద న్నారు.

- చిల్లకూరు

రైతు పక్షపాతి చంద్రబాబు

» పట్టభద్రులను ఎంపీవోలుగా నియమించాం
» టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర



మాట్లాడుతున్న బీద రవిచంద్ర

నెల్లూరు (వేదాయపాళెం), డిసెంబరు 31 : రైతుల కోసం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టినన్ని పథకాలను మరే రాష్ట్రంలో ప్రవేశపెట్టలేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా తెలుగురైతు కమిటీ సమావేశం ఆ కమిటీ అధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీద మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో రైతులకు సలహాలు ఇచ్చేందుకు వ్యవసాయం అంటే ఏమిటో తెలియని కాంగ్రెస్ కార్యకర్తలను నియమించారన్నారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వంలో వ్యవసాయంలో పట్టభద్రులను ఎంపీవోలుగా 6300 మందిని నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో 27శాతం వృద్ధి రేటు నమోదు అయ్యిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతోందన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో తెలుగురైతు కమిటీ సమావేశాలు నిర్వహించాలని, మినుము పంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశం తీర్మానించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, చిరమన శ్రీనివాసులు రెడ్డి, దేవళ్ల కమలాకర్‌రెడ్డి, కొండూరు సుబ్రమణ్యం రాజు, రాపూరు రాధాకృష్ణమనాయుడు, సిద్దుల నాయుడు, బొల్లినేని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.





అవినీతి రహితంగా పోలీసు పాలన

జిల్లా పోలీసు శాఖలో అవి నీతి రహిత పాలన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రతి పోలీసులోనూ జవాబు దారితనం పెంచుతూ అందుబాటులో ఉన్న టెక్నాలజీని విని యోగించుకుని ప్రజా భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తాం. పోలీసులు, ప్రజలు వేరు కాకుండా అంతా మమేకమయ్యేలా పాలన సాగించి ఈ ఏడాదిలో మంచి ఫలితాలు సాధిస్తాం.

- పీహెచ్‌డీ రామకృష్ణ, జిల్లా ఎస్పీ

దుగరాజపట్నం కాలువ అభివృద్ధికి
రూ.2.5 కోట్లు

» గూడూరు చెరువు సుందరీకరణకు రూ.1.5 కోట్లు
» కండలేరు ద్వారా 274 చెరువులు నింపుతాం
» 70వేల ఎకరాలకు సాగునీరు
» కలిగిరి రిజర్వాయర్ పరిధిలో రెండు చెక్‌డ్యామ్‌లు
» పక్షుల పండుగకు రూ.6 కోట్లు
» మున్సిపల్ పాఠశాలలకు కంప్యూటర్లు
» అధికారుల సమీక్షలో మంత్రి నారాయణ



సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

నెల్లూరు(కలెక్టరేట్), డిసెంబరు 31 : దుగరాజపట్నం కాలువ అభివృద్ధికి రూ. 2.5 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. ఆయన క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల, పురపాలక, పర్యాటక శాఖల అధికారులతో ఆది వారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గూడూరు చెరువుకట్టను సుందరీకరించడానికి, ధృడపరచడానికి రూ. 1.5 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2018 మార్చి 31 నాటికి పనులు పూర్తి చేస్తామన్నారు.

కండలేరు ద్వారా చెరువులు నింపుతాం

కండలేరు ద్వారా 274 చెరువులను నింపే ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ చెరువులకు 10,300 క్యూసె క్కుల వంతున నీటి విడుదలకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ చెరువులను నింపటం ద్వారా 70 వేల ఎకరాలకు సాగునీరు అందించటం జరుగుతుందన్నారు. చివరి ఆయకట్టు వరకు ప్రతి పైరుకు నీరు అందించి కాపడుతామన్నారు. కలిగిరి రిజర్వాయర్ పరిధిలో రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి అనుమతి మంజూరైందని తెలిపారు. కనుపూరు కాలువపై 2400 మోటార్లు అనధికారికంగా సాగునీటికే వాడుతున్నారని, ఆ కాలువకు నీటిని రెండు, మూడు రోజులు మాత్రమే అధికారికంగా విడుదల చేయటం జరుగుతుందని చెప్పారు. బండేపల్లి కాలువకు నీరు అందనందున నీటిని పంపు చేయడానికి రూ. 50 లక్షలకు ఈఎన్‌సీ అనుమతి తీసుకోవటం జరిగిందన్నారు. కనుపూరు కాలువపై 10 వేల ఆయకట్టు ఉందన్నారు. తెలుగుగంగ ద్వారా కండలేరు నుంచి చెన్నైకు 650 క్యూసెక్కుల నీటిని అందచేయటం జరుగుతుందన్నారు.

పక్షుల పండుగకు రూ.6 కోట్లు

ఈ నెల 7,8,9 తేదీలలో నిర్వహించనున్న పక్షుల పండుగకు సంబంధించి ప్రభుత్వం రూ.6కోట్లు మంజూరు చేసిందని నారాయణ తెలిపారు. ఇందులో రూ.3 కోట్లు పండుగ ఖర్చులకు , మరో రూ.3కోట్లు పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కేటాయించటం జరిగిందన్నారు. స్వదేశీ దర్శన్ పథకం కింద రూ. 60 కోట్లతో పర్యాటక అభివృద్ధిలో భాగంగా పనులు చేయించటం జరుగుతుందన్నారు. ఇందులో నెల్లూరు చెరువుపై వాకింగ్ ట్రాక్, సుందరీకరణకు రూ.20 కోట్లు వెచ్చించనున్నామని చెప్పారు. మిగిలిన నిధులతో మైపాడు, రామతీర్థం, ఇస్కపల్లి, బీవీపాళెం తదితర ప్రాంతాలలో చేయాల్సిన పనులను మార్చి 31 లోగా పూర్తి చేయిస్తామన్నారు. విడతల వారీగా నెల్లూరు చెరువును అభివృద్ధి చేయిస్తామని చెప్పారు.

మున్సిపల్ పాఠశాలలకు కంప్యూటర్లు

రాష్ట్రంలోని 110 మున్సిపల్ పాఠశాలలకు కంప్యూటర్లు అందజేయనున్నట్లు మంత్రి చెప్పారు. రూ.70 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో 70వేల బెంచీలను అందచేయటం జరుగుతుందన్నారు. పాఠశాలల పునః ప్రారంభం నాటికి ప్రతి పాఠశాలకు 40 కంప్యూటర్లు ఇస్తామన్నారు. ఈ సమీక్షలో కలెక్టర్ ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆర్థిక భద్రత లేదు

» బ్యాంకు ఉద్యోగుల ఆందోళన



క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు వెంకట్రావుకు సన్మానం

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 31 : దేశంలో ప్రభుత్వం క్షణానికో ఆర్థిక బిల్లు తేవడం వల్ల ప్రజలకు ఆర్థిక భద్రత కరువైందని ఏపీజీబీ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం జడ్పీ పాత సమావేశ మందిరంలో పినాకినీ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల క్రెడిట్ సొసైటీ 21వ మహాజన సభ జరిగింది. క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు పీ వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఆయన డిసెంబరు నాటికి సొసైటీ ఆర్థిక లావాదేవీలపై నివేదిక సమర్పించారు. ముఖ్య అతిథిగా కడప ఏపీజీబీ ఆర్ఎం వీసీకే ప్రసాద్ హాజరై ప్రసంగించారు. క్రెడిట్ సొసైటీ పనితీరును అభినందించారు. త్వరలో ఉద్యోగులకు పదోన్నతులు రాబోతున్నాయని తెలిపారు. సీనియర్ మేనేజర్ పీఎస్‌పీ నాయుడు మాట్లాడుతూ సొసైటీ ఇంకా అభివృద్ధి చెందాలంటే కొత్త రుణాలు మంజూరుపై దృష్టి సారించాలన్నారు. ఉద్యోగుల స్థితిగతులను ఏపీజీబీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సీనియర్ మేనేజర్లు ఎం సుబ్బారావు, చక్రధర్ తదితరులు మాట్లాడుతూ ఎంతో ఒత్తిడితో బ్యాంకు ఉద్యోగాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడిని సన్మానించారు.

మహిళలకు టీడీపీతోనే సముచిత స్థానం

» టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనూరాధ

నెల్లూరు (వేదాయపాళెం) డిసెంబరు 31 : ఆది నుంచి తెలుగుదేశం పార్టీలోనే మహిళలకు సముచిత స్థానం దక్కుతోందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనూరాధ అన్నారు. మహిళల సాధికారత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ డ్వాక్రా మహిళల రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మహిళల పేరుతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పక్కా ఇళ్ల నిర్మిస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి నిర్మల, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, జీహెచ్ఎంసీ డైరెక్టర్ బీవీ లక్ష్మి, బీసీ మహిళా సంఘం నాయకురాలు పద్మజ, కార్పొరేటర్లు అంచూరి జానకి, బొల్లినేని శ్రీవిద్య, మేకల రజిని నాయకురాళ్లు సుశీలమ్మ, శ్రీదేవి, బెల్లంకొండ వాణి, శాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు.



నూతన సంవత్సరం కేక్ కట్ చేస్తున్న మహిళా నేతలు



అన్ని విధాలా అభివృద్ధి జరగాలి



కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందాలి. జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం చేయాలని కోరుకుంటున్నా. అందరూ సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగుతూ జిల్లా అభివృద్ధికి సహకరించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. వైసీపీ నేతలు, కార్యకర్తలు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ

చీటింగ్ కేసులో నిందితుడి అరెస్ట్

గూడూరు, డిసెంబరు 31: చీటింగ్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు. ఆదివారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేఖర్ల సమావేశం ముందు ఆయన నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దొరవారిసత్రం మండలం మచ్చలగుంట గ్రామానికి చెందిన సునీల్‌కుమార్‌ను నెల్లూరులో ఓ చానల్‌లో పనిచేస్తుండగా అతనిని తొలగించారు. దీంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో స్వీపర్‌కు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నాడు. గాంధీనగర్‌లోని శేషమ్మ ఇంట్లో నివాసముంటున్నాడు. స్వీపర్ భర్త గూడూరుకు చెందిన వెంకటేశ్వర్లు లోను కోసం ప్రయత్నిస్తున్నాడని తెలుసుకున్నాడు. ఆమె మొబైల్ నంబర్‌ను తెలుసుకున్నాడు. అతని ఇంటి యాజమానులి శేషమ్మ బ్యాంకు అకౌంట్ నంబర్, ఏటీఎం కార్డు పిన్ నంబరు తెలుసుకున్నాడు. ఆమె ఏటీఎం కార్డును అపహరించాడు. స్వీపర్‌కు పోన్ చేసి బ్యాంకు అధికారినని, రూ.15 వేలు పలానా ఖాతాకు చెల్లిస్తే మీకు రూ.2 లక్షల రూపాయల లోను మంజూరు చేస్తామని నమ్మబలికాడు. దీంతో స్వీపర్ భర్త వెంకటేశ్వర్లు 15 వేలను సునీల్‌కుమార్ చెప్పిన ఖాతాలో జమ చేశాడు.


మాట్లాడుతున్న సీఐ సుబ్బారావు

ఎంచెక్కా అతను ఆ నగదు డ్రా చేసుకున్నాడు. తాను మోసపోయినట్లు గుర్తించిన వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారించి నిందితుడిని అరెస్టు చేశాం' అని సీఐ వివరించారు. ఆయన వెంట ఎస్‌ఐ నరేష్ తదితరులు ఉన్నారు.



ముత్యాలమ్మ నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం రాత్రి ముత్యాలమ్మ అమ్మవారి నూతన సంవత్సర క్యాలెండరును ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కోవూరు జనార్ధన్‌రెడ్డి, కమిటీ ఛైర్మన్ ఆనందరెడ్డి, గోను శివకుమార్, బోర్డు సభ్యులు నారాయణ, అంబరీష్, తూపిలి పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

- గూడూరు

అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో సత్తా చాటిన భారత్

ముత్తుకూరు, డిసెంబరు 31 : మండలంలోని కృష్ణపట్నం పోర్టులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 9 ఎడిషన్ అంతర్జాతీయ సెయిలింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించగా నాలుగు విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. నాలుగురోజులుగా జరుగుతున్న సెయిలింగ్ పోటీల్లో తొలిరోజు నుంచి ఆధిక్యత ప్రదర్శించిన భారత క్రీడాకారులు ఆప్టిగ్రీన్, లేజర్ 420, లేజర్ 4.7ఇర్ విభాగాల్లో తొలి మూడు స్థానాలను కైవశం చేసుకున్నారు. ఆప్టిగ్రీన్‌లో ఇండియాకు చెందిన బేతిమల్ల సచిన్, పీ విశ్వనాథ్, ఆర్విన్ ఆనంద్, లేజర్ 420లో అనన్యచౌహాన్, భరత్, పునీత్‌కుమార్ సాహూ, లేజర్ 4.7ఇర్‌లో హర్షితా తోమర్, సామ్‌సుయర్ధి, చిత్రేష్‌లు విజేతలుగా నిలిచారు. లేజర్ రేడియల్‌లో విష్ణుశరవణన్(ఇండియా), ట్రైట్ స్టెఫినిక్(కెనడా), గోవింద్ బైరాగి(ఇండియా), ఆప్టిమి స్టల్లో రామ్‌దాన్ టిటూ (ఇండోనేషియా), అ లెగ్జాండర్ బేదిన్(స్వీడన్), దుర్గాప్రసాద్(ఇండియా) విజయం సాధించారు. విజేతలకు ఆదివారం కృష్ణపట్నం పోర్టు సీఈవో అనిల్ ఎండ్లూరి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌ను కృష్ణపట్నం పోర్టులో నిర్వహించడం ఆనందంగా వుందన్నారు. తమిళనాడు సెయిలింగ్ అకాడమీ ఛైర్మన్ అశోక్ టక్కర్, పోర్టు మెరైన్ కెప్టెన్ ప్రదీప్‌గౌర్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 1కి చెంగాళమ్మ ఆలయం ముస్తాబు

సూళ్లూరుపేట, డిసెంబరు 31 : జనవరి 1వ తేదీ కోసం సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయం ముస్తాబైంది. దేవాదాయ శాఖ నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు నిషేదించినా భక్తుల సహాయంతో ఆనవాయితీగా జరిగే ఏర్పాట్లను పాలకవర్గం పూర్తిచేసింది. అధిక సంఖ్యలో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణంలో చలువ పందిళ్లు వేయించారు. వేంకటేశ్వరస్వామిని విశేషంగా అలంకరించారు. పులి బొమ్మలను ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేశారు.


జనవరి 1 వేడుకలకు సిద్ధమైన చెంగాళమ్మ ఆలయం


ఆలయ ఆవరణంలో వెంకటేశ్వరస్వామి ప్రతిమ ఏర్పాటు

స్వర్ణ శోభతో చెంగాళమ్మ

ఆంగ్ల సంవత్సరాది తొలిరోజైన జనవరి 1వ తేదీ ఆలయంలో వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ ఏడాది దేవాదాయశాఖ నూతన సంవత్సరం ప్రారంభం ఉగాది అని జనవరి 1 ఆలయాలలో వేడుకలు నిర్వహించరాదని ఆంక్షలు విధించింది. దీంతో పాలకవర్గం దాతలు, భక్తుల సహాయ సహకారాలతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు.





రైలు కిందపడి వృద్ధుడి ఆత్మహత్య

స్థానిక గూడూరు- తిరుపతి రైలు మార్గంలో గాంధీనగర్ సమీపంలో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు మృతునికి 55 ఏళ్ల వయసు ఉండొచ్చు. బులుగు గళ్ల లుంగీ, నల్ల డ్రాయర్, పింక్ కలర్ ఆఫ్ షర్ట్ ధరించి ఉన్నాడు. ఆయన తల కనిపించలేదు. మొండెం మాత్రం పట్టాలపై పడి ఉంది. మృతుని తల కోసం చుట్టు ప్రక్కల గాలించినా కనిపించలేదు. తలను కుక్కల ఎత్తు కెళ్లి ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలూ లేవు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు.

- గూడూరు



త్యాగరాజ స్మరణోత్సవ నగర సంకీర్తన

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి), డిసెంబరు 31 : భిక్షాటన పూర్వక త్యాగరాజ స్మరణోత్సవాలకు సంబంధించి నగర సంకీర్తన ఆదివారం పలు ప్రాంతాల్లో జరిగింది. నిర్వాహకుడు యనమండ్ర నాగదేవి ప్రసాద్ ఆధ్వర్యంలో వేకువజామునే నగర వీధుల్లో త్యాగరాజ కీర్తనలు గానం చేస్తూ విరాళాలు స్వీకరించారు. సంగీత విద్వాంసుడు డీవీ సురేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించాలి

గూడూరు, డిసెంబరు 31: గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని రోటరీ క్లబ్ గవర్నర్ కొణిదెల మునిగిరీష్ అన్నారు. ఆదివారం స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో అల్లూరు ఆదిశేషారెడ్డి వర్ధంతి సందర్భంగా రోటరీక్లబ్, హరిశ్చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు, అల్లూరు ఆదిశేషారెడ్డి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు ఆదిశేషారెడ్డి పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారన్నారు. స్టేడియం నిర్మాణానికి, రోటరీహెల్పేజ్ పథకానికి, రోటరీ భవన నిర్మాణానికి తదితర కార్యక్రమాలను చేపట్టి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. స్టేడియం ప్రతినిత్యం క్రీడాకారులతో కళకళలాడాలనేది ఆదిశేషారెడ్డి అభిలాషన్నారు. క్రీడాకారులు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. 15 ఏళ్లుగా ఈ క్రీడాపోటీలను క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు మునిరాజా, కేఆర్ రెడ్డి, జానకిరామిరెడ్డి, హరిప్రసాద్‌రావు, నాగేశ్వరరావు, లవకుమార్, మల్లయ్య, అశోక్‌చక్రవర్తి, రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టోర్నీ విజేతలు

డిగ్రీ విభాగంలో ఎస్వీఆర్ట్స్ కళాశాల, ఆదిశంకర జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఎస్వీఆర్ట్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 169 పరుగులు చేసింది. ఆశ్విన్ 85 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఆదిశంకర జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లకు 142 పరుగులు చేసి ఓటమిపాలైంది. దీంతో ఎస్వీఆర్ట్స్ జట్టు విజేతగా నిలిచింది. జూనియర్ కళాశాల విభాగంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఆదిశంకర పాలిటెక్నిక్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఆదిశంకర పాలిటెక్నిక్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఏడు వికెట్లకు 112 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ప్రభుత్వ పాలిటెక్నిక్ జట్టు 15 ఓవర్లలో 6 వికెట్లకు 105 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఆదిశంకర పాలిటెక్నిక్ జట్టు విజేతగా నిలిచింది.


ట్రోఫీతో విజేతలు

సర్వేపల్లి



పోలేరమ్మ గుడికి మైక్ సెట్ వితరణ

పొదలకూరు, డిసెంబరు 31: పట్టణంలో శ్రామికనగర్ గిరి జనకాలనీలోని పోలేరమ్మ గుడికి పట్టణ టీడీపీ నాయకులు ఆదివారం మైక్‌సెట్‌ను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జుననాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, నరసపనాయుడు, సురేష్, ఓబుల్‌రెడ్డి, నారపనాయుడు ఉన్నారు.

కార్మిక సంక్షేమం పట్టించుకోని ప్రభుత్వాలు

ముత్తుకూరు, డిసెంబరు 31: కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకయ్య విమర్శించారు. ముత్తుకూరులో ఆదివారం జరిగిన సర్వేపల్లి నియోజకవర్గ మహాసభల్లో ఆయన పాల్గొని ప్రంగించారు. కార్మిక చట్టాలు కేవలం కాగితాలకే పరిమతమయ్యాయన్నారు. కనీ వేతనం, పనిగంటలు, కార్మిక భద్రత ఇతర అంశాల్లో పరిశ్రమలు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిన్నారన్నారు. ప్రధాని మోదీ పాలనలో సామాన్య ప్రజలు కష్టాల పాలవుతున్నారన్నారు. నోట్ల రద్దు, జీఎస్‌టీలతో పేద ప్రజలు ఇబ్బందుల పాలయ్యారన్నారు. ధరలు పెరిగి నిత్యావసర వస్తువులు కొనలేక అవస్థలు పడుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు, ప్రతిపక్షనేత జగన్ మోదీ భజనలో తరిస్తున్నారన్నారు. ప్రత్యామ్నాయంగా వామపక్షాలతో కలిసి పార్టీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు మండలాల వారీగా కార్యవర్గం ఏర్పాటు చేసి గ్రామాల్లో సమస్యలపై పోరాటం చేసేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా శిఖరం నరహరిని ఎంపిక చేశారు. అంతకు ముందు సీపీఐ మండల కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పార్థసారధి, దామా అంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు రామరాజు, మండల కార్యదర్శి ఏడుకొండలు, ఉపకార్యదర్శి కృష్ణమోహన్, నాయకులు అంకయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకయ్య

జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ

పొదలకూరు, డిసెంబరు 31: పొదలకూరులోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆదివారం నందమూరి అభిమానులు జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా నాయకులు వీ దినకర్, అభిమానులు గంగవరపు వేణుగోపాల్‌రెడ్డి, ఎస్ గిరీష్, ఛత్రపతి మస్తాన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందమూరి అభిమానులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నందమూరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరింపచేసి అభిమానులు అందజేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జుననాయుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు కోవూరు వెంకటేశ్వర్లునాయుడు, నందమూరి అభిమానులు ఏ సునీల్‌కుమార్, తేజ, జయ, దిలీప్, ఎన్ ఆది, మనోజ్, రాంప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు : పొదలకూరు పంచాయతీ బస్టాండులో ఆదివారం సాయంత్రం నందమూరి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవరం రఘురామిరెడ్డిచే నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేయించి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నందమూరి సేవా సమితి నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ విజయాలు చూకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ జమీర్‌బాషా, టీడీపీ మహిళా నాయకురాలు ఆదాల సుగుణ, సందమూరి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.


జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నందమూరి అభిమానులు

'కోన'కు తరలిన భక్తులు

రాపూరు, డిసెంబరు 31 : నూతన సంవత్సర సంబరాలు ఆదివారం రాత్రి నుంచే మొదలయ్యాయి. కోన క్షేత్రానికి జనం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. షాపింగ్‌చేసే వారితో బజారువీధి కిక్కిరిసింది. సాయంత్రం నుంచే యువకులు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ కేక్‌లను కొనుగోలు చేసి ఇళ్లకు చేరుకున్నారు.


కేక్స్ కొనుగోలు చేస్తున్న యువకుడు

జేవీ నరసింహారావుకు నివాళి


జేవీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కళశాల సిబ్బంది

వెంకటగిరి(టౌన్): డిసెంబరు 31: పట్టణంలోని ఈఎస్ఎస్ కళాశాల వ్యవస్థాపకులు జేవీ నరసింహారావుకు కళాశాల సిబ్బంది నివాళులు అర్పించారు. ఆయన 35వ వర్ధంతి ఆదివారం ఈఎస్ఎస్ కళశాలలో జరిగింది. కరస్పాండెంట్ ఎల్. కోటీశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ 1998లో నరసింహారావు కళాశాలలను స్థాపించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ, కళశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డుకూ వాటర్ ప్లాంట్

▸ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి(టౌన్): డిసెంబరు 31: మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకూ వాటర్ ప్లాంట్ నిర్మిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌టీఆర్ కాలనీలో వాటర్ ప్లాంట్‌కు బోరుకు ఆయన పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ప్రతి వార్డుకూ వాటర్ ప్లాంట్ పెట్టి రూ.2లకే 20 లీటర్ల నీటిని అందిస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక సామాన్యుడికి సైతం న్యాయం జరుగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు టెక్నాలజీతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద, వైస్‌చైర్మన్ బీరం రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్ పాల్గొన్నారు.


ప్లాంట్‌కు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

ప్రజలకు బొమ్మిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

వెంకటగిరి(టౌన్): డిసెంబరు 31: వైసీపీ వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఆదివారం నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

ఏపీఎన్జీవో బుచ్చి, రాపూరు యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు(కలెక్టరేట్), డిసెంబరు 31: ఏపీఎన్జీవో అసోసియేషన్ బుచ్చిరెడ్డిపాళెం, రాపూరు తాలూకా యూనిట్ల 2018 క్యాలెండర్‌ను ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు సిహెచ్‌విఆర్ సీ శేఖర్‌రావు, వై. రమణారెడ్డి ఆదివారం ఎన్జీఓ హోంలో ఆవిష్కరించారు.

పెంచలకోన క్యాలెండర్ ఆవిష్కరణ

వెంకటగిరి(టౌన్): డిసెంబరు 31: పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ట్రస్టు బోర్డు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తన నివాసంలోని టీడీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరాకు తప్పకుండా నీరందిస్తామన్నారు. ఐదు టీఎంసీల నీటిని చెన్నైకి వదలామన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో నీరందించేందుకు సీసీ, ఎస్‌సీ, డీఈలతో సమీక్షిస్తున్నామని అన్నారు. అనంతరం ఆయన నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద, వైస్‌చైర్మన్ బీరం రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్, తోట రామచంద్రయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

జన్మభూమిని జయప్రదం చేయండి


మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ రామచంద్రారెడ్డి

వెంకటగిరి(టౌన్): డిసెంబరు 31: జనవరి 2 నుంచి 11 నిర్వహించే 'మా ఊరు-జన్మభూమి' కార్యక్రమాన్ని అధికారులు జయప్రదం చేయాలని హౌసింగ్ పీడీ రామచంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యనూ జన్మభూమిలో తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహన కల్పించి నూరుశాతం వాడుకలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఉంట కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో నాగమణి, ఎంపీపీ మునెమ్మ, కోటీశ్వరరావు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన అంకమ్మ ఆలయం

రాపూరు, డిసెంబరు 31 : పోతుకొండ అంకమ్మతల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు ఆలయం వద్ద పొంగళ్లుపెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించుకున్నారు. ఆలయం చుట్టుప్రక్కల గ్రామాలకు చెందినవారు కుటుంబమంతా కలసి కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. ఇక్కడి ముక్కంటి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొనింది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

నెల్లూరు (క్యాంపస్), డిసెంబరు 31 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ కోసం జిల్లా జట్టును ఎంపిక చేశామని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి చంద్రశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం నుంచి కృష్ణా జిల్లా మైలవరంలో జరిగే పోటీల్లో ఆ జట్టు పాల్గొంటుందన్నారు.

8 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

వింజమూరు, డిసెంబరు 31: వింజమూరు బీసీ కాలనీ క్రీడా మైదానంలో ఈ నెల 8 నుంచి బీసీసీఐ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 12,116, ద్వితీయ బహుమతి రూ.8,116లు అందజేస్తారన్నారు. రూ.300 ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు 8977501143, 7287819800 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



అందరికీ, అంతా మంచే జరగాలి

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు అంతా మంచే జరగాలి. అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమృద్ధిగా అమలై ప్రజలందరూ ఆనందంగా జీవించాలి. జిల్లా ప్రజలు, అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.



- వీ వరప్రసాద్,
తిరుపతి పార్లమెంటు సభ్యుడు

రాష్ట్ర స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్ ప్రారంభం

» తరలివచ్చిన 21 జట్లు

నెల్లూరు (క్యాంపస్), డిసెంబరు 31 : టెన్నిస్‌బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలు నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. వీటిని నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలను నెల్లూరులో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమని చెప్పారు. టెన్నిస్‌బాల్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రేవంత్ మాట్లాడుతూ ఏటా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పీ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా బాలుర విభాగంలో 13 జట్లు, బాలికల విభాగంలో ఎనిమిది జట్లు వచ్చాయన్నారు. రెండు రోజులపాటు పోటీలు నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. పోటీల నిర్వహణకు సహకరించిన డీ హరి ప్రసాద్‌రెడ్డి, పీ సునీల్, రావూస్ విద్యా సంస్థలు, విమ్స్, జగన్స్ విద్యా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ మహబూబ్ బాషా, బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి,బ కార్పొరేటర్ రాజానాయుడు, షంషుద్దీన్, నెల్లూరు క్లబ్ సెక్రటరీ అశోక్, బత్తెల వెంకటేశ్వర్లు, గుడ్లూరు రవిచంద్ర, పీడీ దేవిక, పీఈటీలు వెంకటసుబ్బయ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభిస్తున్న మేయర్ అజీజ్

కాపులకు బీసీ హోదా రద్దు చేయాలి

» బీసీ ఎంప్లాయీస్ జేఏసీ



ధర్నా చేస్తున్న బీసీ ఎంప్లాయీస్ జేఏసీ నేతలు

నెల్లూరు (వేదాయపాళెం), డిసెంబరు 29 : కాపులకు బీసీ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని బీసీ ఎంప్లాయీస్ జేఏసీ కన్వీనర్ నరసయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో నెల్లూరు నర్తకి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్న కాపులకు బీసీ హోదా ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దీనివల్ల బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బీసీ ఉద్యోగులను సమైఖ్యపరచి దశల వారీ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరికుంట్ల హజరతయ్య, మునగాల రంగారావు, జే రాజారావు, బుజ్జయ్య, రమణకుమార్, నరసింహమూర్తి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కండలేరు డ్యాం ఈఈగా కృష్ణకుమార్

కండలేరుడ్యాం (రాపూరు) డిసెంబరు31: కండలేరు జలాశయం ఈఈగా గా లేరి నగరి సుజల స్రవంతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కృష్ణకుమార్‌ను నియమించారు. సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక్కడి ఈఈ సురేష్‌బాబును సోమశిల ఈఈగా నియమించడంతో ఆయన ఆదివా రం సాయంత్రం విధుల నుంచి రిలీవ్ అయ్యారు.

ఘనంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆవిర్భావ దినోత్సవం

నెల్లూరు (సిటీ), డిసెంబరు 31 : కాంగ్రెస్ సేవాదళ్ ఆవిర్భావ దినోత్సవాన్ని సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు భవానీ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సేవాదళ్ దేశ వ్యాప్తంగా పటిష్టంగా ఉందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పూర్వ వైభవానికి సేవాదళ్ కార్యకర్తలు కష్టపడి పని చేస్తారని చెప్పారు. బీజేపీ, టీడీపీ పాలనలో పేదలకు సంక్షేమం పూర్తిగా కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి రఘురాంముదిరాజ్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉడతా వెంకట్రావు యాదవ్, నాయకులు బాలసుధాకర్, అనురాధ రెడ్డి, సాయిగోపాల్, మంజుల, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి అంతర జిల్లాల క్రికెట్ పోటీలు

ఉదయగిరి, డిసెంబరు 31: ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 6వ తేదీ నుంచి మూడు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. దిలావర్ డ్రీం డెవిల్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాలకు చెందిన జట్లు ఈనెల 4వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రథమ బహుమతి రూ.17,116లు, ద్వితీయ బహుమతి రూ.12,116లు అందచేస్తామన్నారు. పూర్తి సమాచారం 8332075441, 9440717431 నెంబర్ల ద్వారా పొందవచ్చన్నారు.

పొర్లుకట్ట బాధితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

నెల్లూరు (వేదాయపాళెం), డిసెంబరు 29 : నగరంలోని పొర్లుకట్ట ప్రాంతంలో 2016లో జరిగిన బాణసంచా పేలుడు ప్రమాద సమయంలో పాలకులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏపీ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు నిమ్మల దశరథరామయ్య, కేసీ పెంచలయ్య డిమాండ్ చేశారు. పొర్లుకట్ట ప్రమాద మృతుల సంతాప సభ ఆదివారం వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఘటన జరిగి ఏడాది దాటినా నేటికీ హామీలు నెరవేర్చలేదన్నారు. బాధితులకు పూర్తి పరిహారం చెల్లించలేదన్నారు. బాణ సంచా తయారీ కేంద్రాలను మరోచోటుకి తరలించాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలపల చంద్రమౌళి, చేవూరు సుబ్బారావు, కే వెంకటేశ్వర్లు, కమలాకర్, నారాయణ, చేవూరు పద్మ, కోనేటి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

బోయలకు ఎస్టీ హోదా రద్దు చేయాలని కేసీ పెంచలయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దీనిపై సోమవారం ఢిల్లీలో కేంద్ర గిరిజన శాఖ మంత్రి, జాతీయ ఎస్టీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తున్నట్లు తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	89
లేయర్	54
స్కిన్ చికెన్	146
స్కిన్‌లెస్ చికెన్	172
లేయర్ మాంసం	92

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	98
లేయర్ లైవ్	56
స్కిన్ చికెన్	160
స్కిన్‌లెస్	188
లేయర్	95

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	38.891 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	630 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో :	5,000 క్యూసెక్కులు
ఆవిరి :	136 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం	: 10.6 అడుగులు
కనిగిరి కాలువ	:1575 క్యూసెక్కులు
ఎడమ కాలువ	: 850 క్యూసెక్కులు
కనుపూరు కాలువ:	500 క్యూసెక్కులు
బీపీఆర్ కాలువ	: 780 క్యూసెక్కులు
నెల్లూరుచెరువుకాలువ :	30 క్యూసెక్కులు

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర -	2,820
సవర (8 గ్రాములు) -	22,560
వెండి కిలో ధర -	42,000
వెండి గ్రాము ధర -	42.00

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.800 నుంచి రూ.1300 వరకు
పండ్లు: రూ.600 నుంచి రూ. 800 వరకు





365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్థకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసినవారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం


2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి



రంగులు వేయండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS


సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి


2018
Happy New Year
• నా కులం... యువ కులం...!
• నా మతం... భరతజాతి...!
• నా సంకల్పం...
ఆత్మకూరు మెట్ట నేలను...
మాగాణి నేలగా మార్చడం...!
జై హింద్...!!
- మేకపాటి గౌతంరెడ్డి
శాసన సభ్యులు, ఆత్మకూరు
Happy Pongal
తరతరాలు చెరగదు మీపై మాకున్న మమకారం...
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు


నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
2018
జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు,
ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు, రైతు సోదరులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
ప్రజలందరూ పాడిపంటలతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో
వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ...
Pongal
సదా మీ సేవలో...
బొల్లినేని వెంకటరామారావు
ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు

ఎస్‌ఐను కలసిన టీడీపీ నేతలు

పెళ్లకూరు డిసెంబరు 31 : పెళ్లకూరు ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన షేక్. మహ్మద్ హనీఫ్‌ను ఆదివారం మండల టీడీపీ నేతలు కలసి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణానికి కృషి చేయాలని వారు ఈ సందర్భంగా ఎస్‌ఐను కోరారు.



చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం : ఏఎంసీ చైర్మన్

నాయుడుపేటరూరల్, డిసెంబరు 31 : సీఎం చంద్రబాబు అన్ని వర్గాల కు సమాన అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. నాయుడుపేట సితార కార్యాలయంలో ఆదివారం ఆయనను మండలంలోని కోనేటిరాజుపాళెం గ్రామ టీడీపీ నాయకులు, రైతులు గజపూజలమాలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకువెళ్తూ సుభిక్షంగా ఉందన్నారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ పక్కా-ఇళ్లు తదితరాలు మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ల సత్యంరాజు, దొమ్మిరాజు సత్యంరాజు, మధురాజు, గురవరాజు, దశరథరామరాజు, మస్తాన్‌రాజు, రాజశేఖర్, మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.



సన్మానం అందుకుంటున్న ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి

కార్మికుల భద్రతకు పటిష్ఠ చర్యలు

›› గూడూరు డీఎస్పీ రాంబాబు

నాయుడుపేట రూరల్, డిసెంబరు 31 : మేనకూరు ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో కార్మికుల భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని గూడూరు డీఎస్పీ రాంబాబు అన్నారు. నాయుడుపేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. సెజ్ ప్రాంతాలలో తరచుగా కార్మికులు వివిధ ప్రమాదాలకు లోనవుతున్న సంఘటనలు చోటు చేసుకోవడంపై ఆయన స్పందించారు. సెజ్ ప్రాంతాలలో పనిచేసే కార్మికులకు గుర్తింపు కార్డులతోపాటు ప్రమాదాలు జరగకుండా సెఫ్టీ పరికరాలను అందజేయాలని సూచించారు. దీనిపై తాము ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి కార్మికులకు అందుతున్న భద్రత చర్యలు పరికరాలను పర్యవేక్షించనున్నట్లు ఆయన తెలిపారు. మేనకూరు గ్లాస్ కర్మాగారంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని డీఎస్పీ రాంబాబు నాయుడుపేట సీఐ మల్లిఖార్జున్‌రావుతో కలసి పరిశీలించారు. ప్రమాద కారణాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు ఎస్‌ఐలు రవినాయక్, కోటిరెడ్డి, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గూడూరు డీఎస్పీ రాంబాబు

నేలపట్టులో సందర్శకుల సందడి

దొరవారిసత్రం, డిసెంబరు 31 : మండలంలోని విదేశీ విహంగాల విడిది ప్రదేశం నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం ఆదివారం సందర్శకులతో కిటకిటలాడింది. సెలవుదినం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా హైదరబాద్, చెన్నై, తిరుపతి, చిత్తూరు తదితర ప్రాంతాల నుంచి కూడ సందర్శకులు తరలి వచ్చారు. ఈసీ కేంద్రం ఆవరణంలోని పార్కులో చిన్నారుల ఆడుకున్నారు.



పక్షులను చూస్తున్న సందర్శకులు

సీఎం చంద్రబాబుకు పరసా శుభాకాంక్షలు

నాయుడుపేట, డిసెంబరు 31 : సీఎం చంద్రబాబునాయుడును ఆదివారం విజయవాడలో మాజీ మంత్రి డాక్టర్ పరసా వెంకట రత్నం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం విభజన నాటికి 16 వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఉన్నప్పటికి దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా తీసుకురావడం హర్షణీయమన్నారు. పట్టణాలకే పరిమితమ్మైన ఇంటర్నెట్, వైఫై తదితర అత్యాధునిక సాంకేతికతను అతి తక్కువ ధరకే గ్రామీణ ప్రాంత వాసులకు అందుబాటులోకి తెచ్చారన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గానికి కోట్లాది రూపాయల అబివృద్ధి పనులతోపాటు తెలుగుగంగ ద్వారా రైతుల పంటలసాగుకు ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు పరసా తెలిపారు.



పడవలరేవు కిటకిట

తడ, డిసెంబరు 31 : భీములవారిపాళెం పడవలరేవు ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడింది. 7వ తేదీ నుంచి మూడు రోజులపాటు పక్షుల పండుగ జరగనున్న నేపథ్యంలో పర్యాటకుల సందడి మొదలైంది. ఆదివారం కావడంతో చెన్నై, నెల్లూరు తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు.

ఈ ఏడాది పన్ను వసూలు లక్ష్యం 1.1 కోట్లు

సూళ్లూరుపేట, డిసెంబరు 31 : సూళ్లూరుపేట వ్యవసాయమార్కెట్ కమిటీ 2017-18 ఆర్థిక సంవత్సరంలో 1.10 కోట్ల పన్ను వసూలు చేయాలని నిర్ణయించామని ఏఎంసీ చైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి చెప్పారు. ఆదివారం సూళ్లూరుపేటలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే 76 లక్షలు పన్ను వసూలు చేశామన్నారు. ఆర్థిక సంవత్సరంలోపు మిగిలిన మొత్తం కూడా వసూలు చేస్తామన్నారు. 2015-16లో 95 లక్షలు పన్ను వసూలు చేశారన్నారు. 2016-17లో 1.5 కోట్లు వసూళ్లు చేశామన్నారు. ఈ ఏడాది 1.1 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. మార్కెట్ కమిటీ ఆవరణంలో ధాన్యం ఆరబోసుకునేందుకు 2 కళ్లాలు నిర్మిస్తామన్నారు. రైతుబంధు పథకం కింద 41 మందికి 36.28 లక్షలు రుణం ఇచ్చామని తిరుమూరు తెలిపారు.

» రైతు బజారు ఏర్పాటుకు సన్నాహాలు

తమ హయంలో సూళ్లూరుపేటలో రైతు బజారు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ వారు స్థలం కేటాయిస్తే వెంటనే రైతు బజారు నిర్మిస్తామని చెప్పారు. దొరవారిసత్రంలో సబ్‌యార్డ్ నిర్మించాలని నిర్ణయించామని చెప్పారు. అక్కడి తహసీల్దార్‌కు స్థలం కేటాయించాలని కోరి ఉన్నట్లు తెలిపారు. ఫిబ్రవరిలో పశువైద్య శిబిరం కూడా నిర్వహిస్తామని తిరుమూరు తెలిపారు. ఆయనతోపాటు చెంగాళమ్మ ఆలయ పాలకవర్గ సభ్యులు ఆకుతోట రమేష్ పాల్గొన్నారు.

» ఏఎంసీ చైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న తిరుమూరు సుధాకర్‌రెడ్డి

సాగునీటి చెరువులకు గంగనీరు

సూళ్లూరుపేట, డిసెంబరు 31 : ఈ ఏడాది వర్షాభావం కారణంగా రైతులు పెట్టిన పంటలు కాపాడేందుకు తెలుగుగంగ కాలువల ద్వారా చెరువులకు నీరు సరఫరా చేయాలని మంత్రి పీ నారాయణ ఏర్పాట్లు అధికారులను ఆదేశించారని జడ్పీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి తెలిపారు. సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాలలో 34 చెరువులకు నీరు అందించేందుకు ఆదివారం నెల్లూరులోని శిబిర కార్యాలయంలో కలెక్టర్‌తో మంత్రి చర్చించారన్నారు. 6వ బ్రాంచ్ కాలువ ద్వారా మూడు చెరువులకు , 7వ బ్రాంచ్ కాలువ ద్వారా 17 చెరువులకు, 8వ బ్రాంచ్ కాలువ ద్వారా 14 చెరువులకు నీరు అందించాలని నిర్ణయించారన్నారు.. జనవరి 15వ తేదీలోపు నీరు విడుదల చేయాలని నిర్ణయించారన్నారు. వేనాడు దర్గావద్ద వసతిగదులు, మరుగుదొడ్లు నిర్మించాలని మంత్రి నారాయణ పర్యాటకశాఖను ఆదేశించారన్నారు.

దొరవారిసత్రం, డిసెంబరు31 : సూళ్లూరుపేట నియోజకవర్గంలో తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాలకు సంబంధించిన 6, 7, 8 తెలుగు గంగ కాలువల ద్వార తెలుగు గంగ నీటిని 34 చెరువులకు అందించేలా జిల్లా మంత్రులు నారాయణ, సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు జిల్లా జడ్పీఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. తన విన్నపం మేరకు జిల్లా తెలుగు గంగ అధికారులతో మంత్రి నారాయణ సమీక్షించారన్నారు. ఆమేరకు జనవరి 15 లోపు ఈ కాలువల ద్వారా గంగ నీటితో చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. కాళంగినది, స్వర్ణముఖి నదుల ద్వారా కూడ గంగ నీటిని అందించాలా మంత్రుల చొరవ చూపినట్లు ఆయన తెలిపారు. కాళంగినదిపై రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలకు కూడ మంత్రి నారాయణ నిధుల మంజూరుకు ప్రభుత్వానికి పంపడం జరిగినదని తెలిపారు. కాళంగినదిపై చెక్‌డ్యామ్‌లను నిర్మిస్తే నది పరివాహక రైతాంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

నాయుడుపేట, డిసెంబరు 31 : రాష్ట్రంలోని మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం చంద్రబాబు మంత్రి నారాయణ సేవలు నిరుపమానమని చైర్‌పర్సన్ శోభారాణి అన్నారు. నెల్లూరులోని మంత్రి నారాయణ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి తిమ్మాజి కండ్రిగలో సమ్మర్ స్టోరేజీకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు.



మంత్రి నారాయణ, కలెక్టరు సమావేశంలో వేనాటి రామచంద్రారెడ్డి

ఫిబ్రవరిలో జేవీవీ జిల్లా మహాసభలు



కరపత్రం విడుదల చేస్తున్న జేవీవీ బాధ్యులు

సూళ్లూరుపేట, డిసెంబరు 31 : ప్రజల్లో నెలకొన్న మూఢనమ్మకాలు పారదోలేందుకు ఫిబ్రవరి 10, 11 తేదీలలో నెల్లూరులో జనవిజ్ఞానవేదిక మహాసభలు నిర్వహిస్తున్నట్లు సూళ్లూరుపేట అధ్యక్షుడు రవీంద్ర తెలిపారు. ఆదివారం మహాసభ కరపత్రాలను సూళ్లూరుపేటలో విడుదల చేశారు. సూళ్లూరుపేట ప్రధాన కార్యదర్శి బీ వేణుగోపాల్ కార్యవర్గ సభ్యులు జనార్దన్, రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని వినియోగించుకోండి

పెళ్లకూరు డిసెంబరు 31 : ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతారన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర ప్రభుత్వ పథకాలు, అర్హులకు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

విద్యానగర్(కోట), డిసెంబరు 31 : మండలంలోని విద్యానగర్ ఆదివారం యూటీఎఫ్ నాయకులు 2018 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. యూటీఎఫ్ నాయకులు హుమయూన్,జనార్దనం, సూర్యనారాయణ, కోటేశ్వరరావు, పేరారెడ్డి, రహంతుల్లా తదితరులు క్యాలెండర్లను, డైరీ, పాకెట్ పౌచ్‌లు, సిఎల్ ప్యాడ్‌లను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ లక్ష్యాలు సాధించిన విజయాల గురించి గౌరవ అధ్యక్షుడు రమణారెడ్డి వివరించారు.

9 జీడీఆర్ 31: మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సమస్యల పరిష్కారానికి బీజేపీ కృషి

గూడూరు(రూరల్), డిసెంబరు 31: ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ కృషి చేస్తుందని బీజేపీ చిల్లకూరు మండలం ఇన్‌చార్జి జెట్టి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కటకరాజావీధిలోని బీజేపీ డివిజన్ కార్యాలయంలో చిల్లకూరు మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో చిల్లకూరులో మండల కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఎదురైతే తమ కార్యాలయానికి వచ్చి తెలపాలన్నారు. తాము స్పందించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో చల్లా రమణయ్య, కల్లూరు చెంచురెడ్డి, నువ్వూరు సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులను ఆదుకోవాలి

వీరారెడ్డి సత్రం(కోట),డిసెంబరు 31 : నిత్యం ప్రమాదం అంచున జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కల్లు గీత కార్మికుల గౌడ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కోసూరు గోవిందయ్య గౌడ్ డిమాండ్ చేశారు.మండలంలోని వెంకన్నపాళెం పంచాయతీలోని వీరారెడ్డి సత్రంలో ఇటీవల కల్లు గీసేందుకు చెట్టెక్కి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలైన నాశిన కృష్ణయ్యకు ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం రూ. 10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆ కుటుంబానికి రావాల్సిన అన్ని రాయితీలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో గౌడ సేవా సమితి నాయకులు కొమారి మల్లికార్జున గౌడ్,రాజా గౌడ్, దయాకర్,మాలకొండయ్య,రంగయ్య,వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



కృష్ణయ్యకు రూ. 10 వేల చెక్కు ఇస్తున్న గోవిందయ్య

ఆహార పొట్లాల పంపిణీ

గూడూరు(రూరల్), డిసెంబరు 31: ఎంఎఫ్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్ ప్రాంతంలో పేదలు, వికలాంగులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మగ్దూం మాట్లాడుతూ ప్రతి ఆదివారం సంస్థ తరపున సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వాటిని విస్తృత పరిచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. పేదలకు సేవలు చేయడంతో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. తమ శక్తి మేరకు భవిష్యత్తులో సేవలను మరింత విస్తృతపరచడంతో పాటు విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అందరి కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సర్తాజుద్దీన్, కాలేషా, అమ్మద్దీన్, జావిద్‌అలీ, ఆసిఫ్, షన్ను లు, తదితరులు పాల్గొన్నారు.



ఆహార పొట్లాలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పలు ఆలయాల్లో ధనుర్మాస పూజలు

గూడూరు(రూరల్), డిసెంబరు 31: పట్టణంలోని పలు ఆలయాలలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని తిరుప్పావై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక చెన్నకేశవస్వామి, కోదండరామాంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

రేపటి నుంచి జన్మభూమి

గూడూరు(రూరల్), డిసెంబరు 31: జనవరి రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సభ దృష్టికి ప్రజలు తమ సమస్యలను తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డు వంటి సంక్షేమ పథకాలు అందని వారు అర్జీలు అందజేయాలని కోరారు.

టీడీపీ కార్యకర్తల సంబరాలు

కర్లపూడి(కోట),డిసెంబరు 31 : మండలంలోని కర్లపూడిలో ఆదివారం టీడీపీ కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కర్లపూడి రాంబాబు,కర్లపూడి దిలీప్,జరుమల్లి కోటేశ్వరరావు, పోతుగుంట శ్రీనివాసులు, సురేంద్ర ఆధ్వర్యంలో ఆ కార్యకర్తలు గ్రామంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ స్వీట్లు పంపిణీ చేశారు.

ఇరువర్గాల ఘర్షణ .. ఒకరికి తీవ్ర గాయాలు

ఉదయగిరి రూరల్, డిసెంబరు 31: నియోజకవర్గ పరిధిలోని వరికుంటపాడు మండలం తూర్పురొంపిదొడ్ల గ్రామంలో ఇరువర్గాల మధ్య ఆదివారం ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో ఒకరు తీవ్రగాయాలపాలయ్యారు. గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులపైమూడు రోజులుగా సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాయి. ఈ పనులకు సంబంధించి గ్రామంలో సభ ఏర్పాటు చేశారు. పనుల్లో జరిగిన అవకతవకలను వినిపిస్తుండగా టీడీపీ నాయకులు మార్నేని రామకృష్ణ, మార్నేని మాధవరావు ఉపాధి హామీలో అవినీతి జరిగిందని, ఇతర ప్రాంతాల్లో ఉండేవారి పేర్లపై కూలి నగదు స్వాహా చేశారని ఆరోపించారు.


గాయపడిన వెంగయ్య

అదే పార్టీకి చెందిన మండల ప్రచార కార్యదర్శి మల్లంపాటి వెంగయ్య జోక్యం చేసుకోవడంతో ఇరువర్గాలు వాగ్వివాదానికి దిగాయి. ఈ క్రమంలో రామకృష్ణ, మాధవరావులు వెంగయ్యపై దాడిచేశారు. బాధితుడు ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో చేరాడు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు బంధువులు అతడిని నెల్లూరు తరలించారు. మార్నేని రామకృష్ణ, మాధవరావు మాట్లాడుతూ అవినీతిని ప్రశ్నించినందుకే వెంగయ్య ఉద్దేశపూర్వకంగా తమపై దాడి చేశాడని ఆరోపించారు. ఇరువురి ఫిర్యాదులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

కోడిపందేలపై కఠిన చర్యలు

ఉదయగి రూరల్, డిసెంబరు 31: సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ ఎన్.ప్రభాకర్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పేరిట గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. పేకాట, కోడిపందేల సమాచారం అందించాలని ఆయన ప్రజలకు సూచించారు. డ్రైవర్లు తమ ఆటోలకు నెంబర్లు వేయించుకొని ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఇప్పటికే ప్రత్యేక బృందాలు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాయని, నిఘా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. మంద్యం సేవించి, వేగంగా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

న్యూ ఇయర్‌కు స్వాగతం

ఉదయగిరి, డిసెంబరు 31: నూతన సంవత్సరం సందర్భంగా ఉదయగిరి పట్టణంలోని వివిధ బేకరీల్లో ఆకర్షించే రంగుల్లో వివిధ రకరకాల కేక్‌లను తయారుచేసి ప్రత్యేక కౌంటర్లలో విక్రయానికి ఉంచారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకొనేందుకు వినియోగదారులు కేక్‌లను కొనుగోలు చేయడంతో నిమగ్నమయ్యారు. అలాగే వస్త్ర, పూల, నిత్యవసర వస్తువుల దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి.


ఆకర్షణీయంగా పనస కేకు



వివిధ రంగుల్లో అలంకరించిన కేక్

5న నియోజకవర్గ స్థాయి ప్రతిభ పరీక్ష

వింజమూరు, డిసెంబరు 31: శ్రీవివేకానంద యువజన సంఘం, ఆర్‌కే ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని చాకలకొండలో ఈనెల 5వ తేదీన నియోజకవర్గ స్థాయి ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి ఆదివారం తెలిపారు. 6- 10 తరగతులకు చెందిన పాఠ్యాంశాలు, కరెంట్ అఫైర్స్, జీకే 10 ప్రశ్నల కు అబ్జెక్టివ్ టైప్‌లో ఉంటాయన్నారు. కేవలం ప్రభుత్వ ఉన్నత, ఆదర్శ, కేజీబీవీ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు బృందంగా పాల్గొనవచ్చన్నారు. ప్రతిభ చాటిన వారికి ప్రథమ బహుమతికి రూ.5,116లు, ద్వితీయ బహుమతిగా రూ.3,116లు, తృతీయ బహుమతిగా రూ.2,116 లు ఇస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనేలా చూడాలని ఆయన కోరారు.

7న రెడ్డిజన సంక్షేమ సంఘ సమావేశం

వింజమూరు, డిసెంబరు 31: ఈనెల 7వ తేదీన రెడ్డిజన సంక్షేమ సంఘ విస్తృతస్థాయి సమావేశం స్థానిక గోనుగుంట రామయ్య కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని ఆ సంఘ మండల అధ్యక్షుడు బయ్యపురెడ్డి కేశవులురెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలకు చెందిన రెడ్డిజన సంఘ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు జన్మభూమిపై సమీక్ష

ఉదయగిరి, డిసెంబరు 31: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం జ న్మభూమి గ్రామసభలపై సమీక్షిస్తారని ఎం పీడీవో ఫణిపవన్‌కుమార్ ఆదివారం తెలిపా రు. మండల, గ్రామస్థాయి అధికారులు త ప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

శబరిమలకు అయ్యప్పలు

వరికుంటపాడు, డిసెంబరు 31: మం డలంలోని పలు గ్రామాలకు చెందిన అయ్య ప్ప మాలధారులు ఆదివారం స్థానిక కోదండరామస్వామి ఆలయంలో ఇరుముడి కట్టించుకొని శబరిమలకు తరలివెళ్లారు. గురుస్వాములు అయ్యప్ప మాలధారులకు ఇరుముడి కట్టి పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు సాగి ప్రత్యేక వాహనాల్లో శబరిమలకు వెళ్లారు.

డిపో మేనేజర్ బదిలీ

ఉదయగిరి, డిసెంబరు 31: ఉదయగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ బీ. శ్రీనివాసులురెడ్డి గుంటూరు-1 డిపోకు బదిలీ అయ్యారు. సూళ్లూరుపేటలో డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రతాప్‌కుమార్ ఇక్కడకు వచ్చారు.

సీపీఎం సమావేశం

ఉదయగిరి, డిసెంబరు 31: స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆదివారం సీపీఎం మండల సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ డివిజన్ నాయకుడు కాకు వెంకటయ్య మాట్లాడుతూ జన్మభూమిలో కరువుపై అజెండా ప్రకటించి గత జన్మభూమిలో స్వీకరించిన అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోడె రమణయ్య, నాగూర్‌సాహెబ్, కామాక్షమ్మ, నాయబ్, అమీర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఉదయగిరి రూరల్, డిసెంబరు 31: ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు సోమవారం ఉదయగిరికి వస్తారని ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ దుగ్గిబోయిన వెంకటస్వామి ఆదివారం తెలిపారు. వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడంతోపాటు దివంగత మాజీ ఎంపీపీ షేక్ షబ్బీర్ నివాసంలో కేక్ కట్ చేస్తారన్నారు. మండలంలోని టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా రియాజ్

ఉదయగిరి రూరల్, డిసెంబరు 31: వైసీపీ మండల మైనారి టీ ప్రధాన కార్యదర్శిగా గండిపా ళెంకు చెందిన షే క్ రియాజ్‌ను ని యమించినట్లు మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆ దివారం తెలిపారు. రియాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన పదవికి వన్నెతెస్తానని, క్షేత్రస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. వైసీపీ నాయకులు అడుసుమల్లి వెంకటేశ్వ ర్లు, షేక్ అబ్దుల్‌రజాక్, పులివర్తి వెంకటేశ్వ ర్లు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వాహనాలపై దాడులు

ఉదయగిరి, డిసెంబరు 31 : బస్టాండ్, బీసీ కాలనీ, నీటిపారుదల శాఖ అతిథి గృహం తదితర ప్రాంతాల్లో పోలీసులు ఆదివారం వాహనాలపై దాడులు నిర్వహించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు అపరాధం విధించామని ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.



పైసలిస్తేనే పింఛన్లు

వరికుంటపాడు, డిసెంబరు 31: ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నా అధికారుల పుణ్యమా అని ఆ పథకం అభాసుపాలవుతోంది. పింఛన్ల నగదు పెరిగినప్పటికి మామూళ్ల రూపంలో అధికారులు కోత విధిస్తున్నారని పింఛనర్లు పలువురు వాపోతున్నారు. మండల పరిధిలోని మహమ్మదాపురం పంచాయతీలో జరుగుతున్న సోషల్ ఆడిట్‌లో భాగంగా తనిఖీ బృందాలు చేపట్టిన ఇంటింటా సర్వేలో ఈ నిజాలు వెలుగుచూస్తున్నాయి. పింఛన్‌దారుల నుంచి రూ.10లు వసూలు చేసే పంచాయతీ కార్యదర్శి బయోమెట్రిక్‌లో వేలిముద్రలు పడని వారికి పింఛన్ ఇచ్చేందుకు రూ.100లు వసూలు చేస్తున్నట్లు పలువురు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తనిఖీ బృందం సభ్యులే విస్మయం చెందారు.

భట్రాజు సంక్షేమ సంఘ సమావేశం

వింజమూరు, డిసెంబరు 31: మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో ఆదివారం భట్రాజు సంక్షేమ సంఘ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. సీతారామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీ పథకాల గురించి కార్యవర్గం కృషి చేయాలన్నారు. కులధ్రువీకరణ పత్రాలు ఇచ్చే విషయంలో రెవెన్యూ అధికారులు ఇబ్బందులు పెడితే పరిష్కరించాలన్నారు. సొసైటీ రుణాల గ్రౌండింగ్ వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షుడిగా బ్రహ్మయ్య, అధ్యక్షుడిగా వెంకటరామరాజు, ఉపాధ్యక్షుడిగా సంజీవరాజు, కార్యదర్శిగా పెంచలరాజు, సహాయ కార్యదర్శిగా భాస్కరరాజు, కోశాధికారిగా శ్రీనివాసరాజు, మహిళ కార్యదర్శిగా రాజ్యశ్రీదేవి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుబ్బరామరాజు, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన దుకాణాలు

వింజమూరు, డిసెంబరు 31: జనవరి 1 సదర్భంగా శనివారం వింజమూరులో మిఠాయిలు, వస్త్ర, పండ్ల, పూల దుకాణాలు ప్రజలతో కిటకిటలాడాయి. కేక్ కొనుగోలు చేసేందుకు పలువురు బేకరీలకు క్యూకట్టారు. ప్రధాన వీధులో కొనుగోలుదారులతో రద్దీ ఏర్పడింది.



• 'కోన' కిటకిట

పెంచలకోన క్షేత్రం ఆదివారం రాత్రే భక్తులతో కిటకిటలాడింది. జనవరి ఒకటిన నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లూ చేయడం లేదని దేవాదాయశాఖాధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. భక్తులు మాత్రం పెద్ద సంఖ్యలో కోనకు చేరుకున్నారు. శ్రీవారి ఆలయం క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిశాయి. రాపూరు ఆర్టీసీ బస్టాండులో కోనకు వెళ్లే బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడిపోయాయి. కోనలో ఎక్కడ చూసినా జనసందోహంతో నిండిపోయింది.

- పెంచలకోన (రాపూరు)



• ఏకే కండ్రిక చెరువుకు సాగునీరు విడుదల

మండలంలోని ఏకే కండ్రిక చెరువుకు సాగు నీరు విడుదల చేశారు. బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక ఆయకట్టు రైతులు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని సీఆర్‌డీఏ సభ్యులు బీద మస్తాన్‌రావు దృష్టికి శనివారం తీసుకుపోవడంతో అధికారులతో మాట్లాడి ఆదివారం సాగునీరు టీడీఈ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఎస్వీపీఎం మెయిన్ వద్ద నీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీదేవి, ఏఈ చంద్రమౌళి, నీటి సంఘం నాయకులు రమణయ్య, బాల మస్తానయ్య, రైతులు కొండపనాయుడు, దయాకర్, తదితరులు ఉన్నారు.

- బిట్రగుంట



• అమ్మో.. చలి

చలి పులి వణికిస్తోంది. పగలు ఎండ కాస్తున్నా చలిగాలులు మాత్రం తగ్గడం లేదు. సాయంత్రం 4గంటల నుంచి ఉదయం 8గంటల వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. పొగమంచు వీడడం లేదు. రాత్రి 7గంటలకే దుకాణాలు మూత పడుతున్నాయి. బజారు వీధి నిర్మానుష్యంగా మారుతోంది. చలికి తట్టుకోలేక పట్టణంతో పాటు గ్రామాల్లో కూడా చలిమంటలు వేసుకుంటున్నారు. స్వెట్టర్లు, మఫ్లర్లు, మంకీ క్యాప్‌లు, చెవుల క్యాప్‌లు ధరించి తిరుగుతున్నారు. చలి ఎక్కువగా ఉండడంతో వ్యాపారులు ఉన్ని దుప్పట్లను (రగ్గులు) బండ్ల మీద పెట్టి విక్రయిస్తున్నారు.

- రాపూరు

ఉత్తరకాలువ పొడిగింపులో

నిర్మాణ జాప్యం

- ఏటా రూ.100 కోట్లపైన పంటనష్టం
- ఒక్క ఏడాది పంటతో కాలువ నిర్మాణం పూర్తి
- కాలువ పనులు ప్రారంభించి పదేళ్లు

కావలి, డిసెంబరు 30 : మెట్ట ప్రాంతానికి వరప్రసాదిని అయిన సోమశిల ఉత్తర కాలువ పొడగింపులో జాప్యం కారణంగా రైతులు భారీగా నష్టపోతున్నా పాలకులు, అధికారుల్లో చలనం లేదు. ఒక ఏడాది పంట తో కాలువ నిర్మాణం పూర్తి చేయవచ్చు. పదేళ్లుగా కాలువ నిర్మాణపనులు పూర్తికాకపోవటంతో రైతాంగం ఏ మేరకు నష్టపోతున్నారో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సోమశిల ఉత్తరకాలువ పొడిగింపు నిర్మాణ వ్యయం రూ. 95 కోట్లు. కాంట్రాక్టర్ 23 శాతం లెస్‌తో టెండర్ వేయటంతో దాని నిర్మాణ వ్యయం రూ. 73 కోట్లు మాత్రమే. కాని నిర్మాణపనుల జాప్యం కారణంగా ప్రతి ఏటా రైతులు పంట నష్టపోయేది. రూ. 100 కోట్ల పైనే.

● 10 ఏళ్ల కిందట పనులు ప్రారంభమైనా..

మెట్టప్రాంతాలైన కలిగిరి, ఏఎస్‌పేట, జలదంకి, దగదర్తి, కొండాపురం మండలాల్లో 40వేల ఎకరాలకు నేరుగా, 18,500 ఎకరాలకు చెరువుల కింద మొత్తం 58,500 ఎకరాలకు సోమశిల నీరు ఇచ్చేవిధంగా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో సోమశిల ఉత్తర కాలువను గుడిపాడు దగ్గర 73వ కిలోమీటర్ నుంచి రాళ్లపాడు రిజర్వాయర్ వరకు 33 కిలోమీటర్లు పొడగిస్తూ రూ. 95 కోట్ల అంచనా వ్యయంతో 2007లో టెండర్ పిలిచారు. కాంట్రాక్టర్ 23 శాతం లెస్‌తో ఆ టెండర్‌ను దక్కించుకున్నారు, 2007 మే 18న అగ్రిమెంట్ చేసుకున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని అగ్రిమెంట్‌లో ఉంది. దాని ప్రకారం 2009కి పనులు పూర్తి చేసి ఆ కాలువ ద్వారా నీరు పారించాల్సి ఉంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పదేళ్లు పూర్తి కావస్తున్నా ఇంకా కాలువ నిర్మాణం పూర్తి కాలేదు. కాలువ పొడవునా 50 స్ట్రక్చర్‌లు ఉండగా వాటిలో ఇంకా రెండు నిర్మాణమే చేపట్టలేదు. ప్రస్తుతం కలిగిరి సమీపంలోని శ్రీకొలను డిస్ట్రిబ్యూషన్ వరకు గత ఏడాది నీరిచ్చారు.



శ్రీ కొలను సమీపంలో బెడ్‌లెవల్ తక్కువగా కనిపిస్తున్న కాలువ

అప్పటి నుంచి ఏడాది గడిచినా కాలువ నిర్మాణంలో ఎలాంటి పురోగతి కనిపించలేదు. కలిగిరి దగ్గర ఉన్న జిర్రావారిపాలెం వద్ద వంతెన నిర్మా ణం చేపట్టే విధ ంగా కాలువ డిజైన్‌లో ఉండగా అధికారులు కొన్ని సాంకేతిక కారణాలు చూపి దానిని రద్దు చేశారు. దీంతో జిర్రావాపాలెం వాసులు వంతెన కడితేనే ఇక్కడ కాలువనే తవ్వ నిస్తామని అడ్డు తగలటంతో అక్కడ నిర్మాణం ఆగిపోయింది. రైతులు ఉదయగిరి ఎమ్మెల్యేకు తమ గోడు వినిపించుకోగా ఆయన చొరవ తీసుకుని ఇటీవల అక్కడ కాలువను ఎక్స్‌క వేటర్‌తో తవ్వించి ప్రజలు రాకపోకలకు ఆటం కం లేకుండా తాత్కాలికంగా పైపులు వేయించటంతో అక్కడ సమస్య తాత్కాలికంగా తొలగిపోయింది.





క్రాకుటూరు డిస్ట్రిబ్యూషన్ వద్ద బెడ్‌లెవల్ తక్కువగా పూడిపోయి ఉన్న కాలువలు

● డిజైన్ ప్రకారం లేని బెడ్‌లెవల్

కాలువ నిర్మాణంలో జాప్యంతోపాటు డిజైన్ ప్రకారం బెడ్‌లెవల్ తీయకపోటంతో నీరు ముందుకు సాగటం లేదు. కొన్నిచోట్ల 2 నుంచి మూడు మీటర్లు బెడ్‌లెవల్స్ తీయకుండా వదిలేయడంతో పూడి పోయిందని పలువురు రైతులు చెబుతున్నారు. శ్రీకొలను డిస్ట్రిబ్యూ షన్ నుంచి కిందకు అక్కడక్కడ 11 చోట్ల కాలువ బెడ్‌లెవల్స్ తక్కువగా ఉన్నాయి. కొండాపురం మండలం ఉప్పులూరు వద్ద వంతెన నిర్మాణం చేపట్టలేదని గ్రామస్థులు కాలువ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. వాస్తవంగా రైతులకు భూపరిహారం కూడా చెల్లించలేదు. దీంతో 600 మీటర్లు కాలువ నిర్మాణం ఆగింది. ఈ విషయం ప్రభు త్వం దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. రైతు లకు పరిహారంపై హామీ ఇచ్చి కాలువ తవ్వేందుకు ప్రయత్నాలు చేస్తున్నా అక్కడ ప్రజలు ముందు వంతెన నిర్మించాలని పట్టుపడుతున్నారు. అక్కడ 600 మీటర్లు కూడా పూర్తి గా రాతినేల కావటంతో దానిని తవ్వేం దుకు అధికారులు, ఎమ్మెల్యే బొల్లినేని ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేస్తున్నారు. ఈ సీజన్‌కు ఉప్పుటేరు వరకు సోమశిల నీరు పారించాలనే పట్టుదలతో ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు.

● ఐదేళ్లలో రూ. 500 కోట్లమేర పంటనష్టం

ఉత్తరకాలువను 2009లోపు పూర్తి చేయకపోయినా మరో మూడేళ్లు కలుపుకుని 2012కు పూర్తి చేసి ఉన్నా ఐదేళ్ల నుంచి వస్తున్న వరుస కరువుల నుంచి రైతులు బయటపడేవారు. చివరిలో ఒకటి రెండు తడులు నీరు తగ్గటంతో రైతులు భారీగా నష్టపోయారు. ఈ ఐదేళ్లలో కనీసం రూ. 500 కోట్ల మేర రైతులకు నష్టం జరిగింది, కాలువ పొడగింపునకు అంచనా వ్యయం రూ.95 కోట్లు కాగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఐదేళ్లలో రైతులు రూ. 500 కోట్లకు పైన నష్టపోయారు.

నిధులొచ్చేనా.. నీరు పారేనా ?

- అసంపూర్తిగా చవటపల్లి రిజర్వాయర్ పనులు
- అయోమయంలో అన్నదాతలు

చేజర్ల, డిసెంబరు 31 మెట్టప్రాంతాల రైతులను ఊరిస్తున్న చవటపల్లి రిజర్వాయర్ పనులు నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ఇదేమని ప్రశ్నిస్తే ఇప్పటికే అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టామని, ఒక్క రూపాయి బిల్లుకూడా మంజూరు కాలేదని, బిల్లులు మంజూరైతేనే పనులు చేస్తామని గుత్తేదారులు తెగేసి చెబుతున్నారు. కేవలం మెట్టప్రాంతాల్లోని 5,000 ఎకరాలకు పైగా నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టు అర్థాంతరంగా ఆగిపోవడంతో మెట్ట రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి.

కలువాయి, పొదలకూరు, చేజర్ల మండలాల రైతులకు ఈ రిజర్వాయర్ పూర్తయితే మెట్ట మాగాణి అవుతుంది. అయితే నిధులున్న సమయంలో గుత్తేదారు పనుల ఆలస్యంతో బిల్లుల మంజూరు కాలేదు. రాష్ట్ర విభజన నేపథ్యంలో నిధులు అంతంతమాత్రంగా విడుదలైన క్రమంలో కనీసం రిజర్వాయర్ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. మొదట్లో కాస్తంత జోరుగా సాగినా, అనుకున్న స్థాయికి పనులు చేరేలోపే బిల్లులు మంజూరు నిలిచిపోయింది. కలువాయి మండలంతో పాటు చేజర్ల మండలంలోని చిత్తలూరు, ఆదురుపల్లి, వావిలేరు, పొదలకూరు మండలంలోని కొన్ని గ్రామాలకు ఈ రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా నీరందించేందుకు అనుకూలంగా పనులు చేపట్టారు. ప్రజాప్రతినిధులు పట్టించుకుంటే తిరిగి పనులు మొదలవుతాయన్న ఆశాభావాన్ని అన్నదాతలు వ్యక్తం చేస్తున్నారు.



చిత్తలూరు వద్ద అర్థాంతరంగా ఆగిపోయిన చవటపల్లి రిజర్వాయర్ పనులు

పదేళ్లుగా నిరీక్షణ



పదేళ్లుగా కాలువ వస్తుందని ఎదురు చూస్తూనే ఉన్నాం. రిజర్వాయర్ పూర్తయి కాలువ నిర్మాణాలు చేపడుతారేమోనని ఏటా ఆశిస్తునే ఉన్నాం. నిరీక్షణ తప్ప రిజర్వాయరు పూర్తికాలేదు.

-పెంచలయ్య

గుత్తేదారు నిర్లక్ష్యం



నిధులున్నపుడు గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోనే బిల్లులు మంజూరు కాలేదు. అప్పట్లో సరిగా పనులు చేసి ఉంటే త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యేవి.

- రామకృష్ణ, చేజర

కూలీలుగానే ఉన్నాం



కొన్నేళ్లుగా కాలువ వస్తుందని బతుకు ఇస్తుందని ఎదురు చూస్తున్నాం. కాలువ వస్తే ఉన్న కొంత మెట్టభూమి మాగాణి పొలంగా మారుతుందనుకున్నా. అయితే ప్రస్తుతం కాలువ నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోవడంతో కూలీ పనులు చేసుకోక తప్పడం లేదు.

- రమణయ్య

సంధానకర్తలుగా సాధికార మిత్రలు

సీతారామపురం, డిసెంబరు 31: గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందుకు ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రను ఏర్పాటు చేసింది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వీరు పనిచేయనున్నారు. ఇప్పటికే జిల్లాలోని 22,927 మంది మిత్రలను అధికారులు ఏర్పాటు చేశారు. వారందరికీ అన్ని మండల కేంద్రాల్లో ఈనెలాఖరు వరకు శిక్షణ ఇవ్వనున్నారు. జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమంలో సాధికారమిత్రలు పనిచేసేందుకు సూచనలు, సలహాలు ఇచ్చి ఏర్పాట్లు చేస్తున్నారు. సమాజంపై సేవాభావం ఉన్నవారినే ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియచేసేందుకు వీరు దోహదపడనున్నారు. పొదుపు సంఘాల వారికి ప్రాధాన్యం కల్పించారు.

● ప్రభుత్వ పథకాల ప్రచారం

సాధికారమిత్రలు ప్రభుత్వం చేపడుతున్న 40 రకాల పథకాలపై అవగాహన కల్పిస్తారు. చంద్రన్నబీమా, చంద్రన్న పెళ్లికానుక, ఎన్టీఆర్ భరోసా పింఛన్, పసుపుకుంకుమ, ప్రవాసాంధ్ర భరోసా బీమా, ఉన్నతి జీవనోపాధులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, కాపు సంక్షేమ శాఖ, అల్పసంఖ్యాక వర్గం, మైనారిటీ కార్పొరేషన్, బ్రాహ్మణ సంక్షేమం, శిశు సంక్షేమం, రుణమాఫీ, వ్యవసాయ, ఉద్యానవన సేవలు, ఎన్టీఆర్ జలసిరి, పండ్లతోటల పెంపకం, మత్స్యశాఖ, సాగునీరు, ఆరోగ్య సంక్షేమం, నీరు-చెట్టు, గ్రామ పంచాయతీ సేవలు, గృహ నిర్మాణం, విద్యుత్ రంగం, బాలికా సాధికారిత, విద్యారుణాలు, మద్యం నియంత్రణ, ప్రజా పంపిణీ వ్యవస్థ, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల తదితర పథకాలపై అన్ని కుటుంబాలకు సాధికారక మిత్రలు క్షేత్రస్థాయిలో వివరిస్తారు.



శిక్షణ పొందుతున్న సాధికార మిత్రలు

- **జిల్లాలో 22,927 మంది ఎంపిక**
- **ఒక్కొక్కరికి 35 కుటుంబాల బాధ్యత**
- **సమస్యల వివరాల సేకరణ, పథకాల అమలే లక్ష్యం**

● సాధికారమిత్ర బాధ్యతలు

సాధికారమిత్ర తనకు ఎంపిక చేసిన 35 కుటుంబాల ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి వారి స్థితిగతులను అర్థం చేసుకోవాలి. ప్రభుత్వ పథకాలను అన్ని కుటుంబాలకు తెలియచేసి వాటి వివరాలను నివేదిక రూపంలో అధికారులకు అందచేయాలి. ప్రభుత్వ పథకాలు పొందని వారికి వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించాలి. కేటాయించిన కుటుంబాల్లోని ముఖ్యమైన సమస్యలు గుర్తించి ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. నిరాశనిస్పృహలున్న వారిలో ప్రేరణ కలిగించి ఆత్మవిశ్వాసం చూపాలి. కుటుంబాల్లోని ప్రతి మహిళ నెలకు కనీసం రూ.10 వేలు ఆదాయం పొందేలా వారి జీవనోపాధులను ప్రోత్సహించాలి.

పొదుపు మహిళలకు బాధ్యులు

జిల్లాలోని 8,02,445 లక్షల కుటుంబాలకుగాను 22,927 మంది సాధికారమిత్రలను ఎంపిక చేశాం. ప్రతి 35 కుటుంబాలకు ఒక పొదుపు సంఘ మహిళను బాధ్యులని చేస్తున్నాం. వారందరికీ శిక్షణ ఇచ్చి జన్మభూమి నుంచి విధుల్లోకి పంపేలా రంగం సిద్ధం చేశాం.

- లావణ్యవేణి, డీఆర్‌డీఏ పీడీ

● స్పందించాల్సిన సమస్యలు

సొంత ఇంటికి నోచుకోక అద్దె గృహంలో ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వానికి తెలియచేయాలి. మరుగుదొడ్ల బిల్లులు రాకపోయినా, అర్హత ఉండి పింఛన్ మంజూరు కాకపోయినా, రేషన్‌కార్డులో రేషన్ పంపిణీ జరగకపోయినా, ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు అడిగినా, గృహహింస జరిగినా, విష వ్యాధులు వ్యాపించినా, బాల్య వివాహాలు జరుగుతున్నా, విద్యుత్ సమస్యలు, రోడ్లు, మురికి కాలువలు, వైద్యం అందకపోయినా, బాల కార్మికులు కంటపడినా తక్షణమే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి.

పూర్తిస్థాయి శిక్షణ



ఉదయగిరి ఏరియా పరిధిలోని సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, ఉదయగిరి, వింజమూరు, మర్రిపాడు మండలాల్లో ఉన్న 71,330 కుటుంబాలకు 2038 మంది సాధికార మిత్రలను ఎంపిక చేశాం. వారందరికీ ఆయా కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తున్నాం. ఇకనుంచి వారి ద్వారానే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తాం.

- రత్నమ్మ, వెలుగు ఏరియా కోఆర్డినేటర్, ఉదయగిరి

మహిళా రక్షణ చట్టాలను

నీరు గారుస్తున్నారు

» **మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి**

కావలి,డిసెంబరు 31: మహిళల రక్షణకోసం ఎన్నిచట్టాలను తీసుకొచ్చినా ఆచరణలో ప్రభుత్వం నీరు కారుస్తోందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విజయ పేర్కొన్నారు. కావలి సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య కావలి నియోజకవర్గ కమిటీ సమావేశం జరిగింది. మండల కార్యదర్శి ఆర్ ఉమ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విజయ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల మహిళలకు రక్షణలేదని ప్రభుత్వం మహిళా చట్టాలను సక్రమంగా అమలుపరచి వారికి రక్షణ కల్పించాలన్నారు. సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు కే వినోదిని మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. దాడులకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసార సాధనాల ద్వారా మహిళలను అశ్లీలంగా చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును అమలు పరచాలని ఆమె కోరారు. సీపీఐ కావలి నియోజక వర్గ కార్యదర్శి డేగా సత్యం మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు వచ్చినా వారిపై జరుగుతున్న దాడులు, వేధింపులను అరికట్టడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారన్నారు. అనంతరం కావలి నియోజకవర్గ సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకున్నారు.

తీరనున్న జలదంకి ప్రజల తాగునీటి సమస్య

» **నేడు ఎస్ఎస్ ట్యాంకుకు శంకుస్థాపన**

జలదంకి, డిసెంబరు31: జలదంకి మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు చిన్నక్రాక వద్ద నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకు పైపులైన్ పనులకు సోమవారం ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు శంకుస్థాపన చేయనున్నారు. రూ. 10 కోట్లతో నిర్మాణం చేసే పనులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రారంభించనున్నారు. ఈ పైపులైన్ నిర్మాణం పూర్తయితే మండలంలోని అన్ని వాటర్ ట్యాంకులకు నేరుగా శుద్ధి జలాలు చేరి గృహాలకు పంపిణీ కానున్నాయి. శుద్ధి జలాల సమస్య కొత్త ఏడాది మొదటి రోజునే పూర్తి కానుండడంతో మండల ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర కానుకగా ఇవ్వనున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ బృహత్తర కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ పూనూరు భాస్కర్‌రెడ్డి కోరారు.

ఉత్తరకాలువకు లీకేజి బెడద



గౌరవరం వద్ద ఉత్తరకాలువలో భూ మట్టానికి ప్రవహిస్తున్న నీరు

- **అధికారుల పర్యవేక్షణ లోపం**
- **వృథా అవుతున్న నీరు**
- **పట్టించుకోని అధికారులు**

అనంతసాగరం, డిసెంబరు 31: ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలి... వృథాను అరికట్టాలంటూ ప్రభుత్వం ఆదేశిస్తున్నా సోమశిల జలాలు మాత్రం ఉత్తరకాలువ పరిధిలో లీకేజి రూపంలో వృథా అవుతున్నాయి. ఈ ఏడాది మొదటి పంట కోసం సోమశిల నుంచి గత నెల 12వ తేదీన ఉత్తరకాలువకు నీటి విడుదల చేశారు. ఐఏబీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సోమశిల ఉత్తరకాలువ పరిధిలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది నిర్ణయం. ఈ మేరకు ఉత్తరకాలువకు 450 క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది. అయితే కొన్ని ప్రాంతాల్లో పూడికట్టలు ఎత్తుగా లేకపోవడంతో కాలువ మట్టానికి నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఈ క్రమంలో కొన్ని చోట్ల లీకేజి రూపంలో జలాలు వృథా అవుతున్నాయి. సోమశిల ఉత్తరకాలువ పూర్తిసామర్థ్యం తొలుత 380 క్యూసెక్కులు కాగా ఆధునికీకరణ పనుల్లో భాగంగా కాలువ అభివృద్ధి పనులు చేపట్టారు. 96 కిలోమీటర్ల నుంచి సోమశిల ఉత్తరకాలువను ప్రకాశం జిల్లా రాళ్లపాడు వరకు పొడిగించారు. ఈ క్రమంలో 380 క్యూసెక్కులు ఉన్న సామర్థ్యం 750 క్యూసెక్కులకు పెంచారు. ఈ తరుణంలో కొన్నేళ్ళుగా ఉత్తర కాలువ పరిధిలో కాలువ అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే పూర్తిస్థాయి పనులు జరగలేదు. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని చోట్ల కాలువ లైనింగ్ పనులు చేపట్టి

నప్పటికీ నిర్ణయం తీసుకున్న మేరకు నీటిప్రవాహ సామర్థ్యం కాలువలో ప్రవహించే వెసులుబాటు లేక లీకేజి రూపంలో జలాలు వృథా అవుతున్నాయి. ఉత్తరకాలువ పరిధి లోని గౌరవరం సమీపంలో ప్రధాన రోడ్డు వెంబడి సోమశిల జలాలు లీకేజి రూపంలో పల్లవోలు వాగులో కలుస్తున్నాయి. ఆ ప్రాంతంలో నీటి విడుదలకు ముందు కాలువ అభివృద్ధి పనులు చేసినప్పటికీ లీకేజిని పూర్తి స్థాయిలో నివారించలేక పోయారు. ఈ క్రమంలో 20 నుంచి 30 క్యూసెక్కుల నీరు వృథా అవుతున్నట్లు తెలుస్తుంది. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేవిధంగా ప్రభుత్వం పక్కాగా ప్రణాళికలు చేస్తున్నప్పటికీ నీటి లీకేజి రైతులను ఆం దోళనకు గురి చేస్తుంది. అధికారుల పర్యవేక్షణ లోపం కారణం గానే ఏటా ఇదే ప్రాం



లీకేజి రూపంలో వృథా అవుతున్న సోమశిల జలాలు

రొయ్యలగుంటలకు నీటి తరలింపునకు ప్రయత్నాలు

సోమశిల ఉత్తరకాలువ నీటిని గౌరవరం సమీపంలో పల్లవోలు వాగు పక్కన ఏర్పాటు చేసిన రొయ్యలు, చేపలగుంటలకు నీరు తరలించేవిధంగా పైపులైను ఏర్పాటు చేసినట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. అనధికారికంగా కొందరు భూస్వాములు ఉత్తరకాలువ నుంచి పైపులు తీసుకుని రొయ్యలు, చేపల గుంటలకు తరలించేలా పనులు చేసినట్లు చెబుతున్నారు. ఇది జలాశయం అధికారులకు తెలిసినా మౌనం వహిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.

తంలో లీకేజి రూపంలో సోమశిల జలాలు వృథా అవుతున్నాయని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర కాలువలో నీటి ప్రవాహం భూమట్టానికి కొనసాగుతుండడంతో కాలువకు ఎప్పుడేం ప్రమాదం వస్తుందోనని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.



భారీగా ఫ్లెక్సీల ఏర్పాట్లు •

అల్లూరు పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా అల్లూరు గ్రామంలో భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. రాజకీయపార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలుపుకోవడంతోపాటు పోలేరమ్మ తిరునాళ్లకు స్వాగతం పలుకుతూ ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతుండడంతో స్థానికులు వాపోతున్నారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో తమ నాయకులతో కలిసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని మరికొంతమంది ఉంటున్నారు. ఏది ఏమైనా గ్రామమంతా ఫ్లెక్సీలతో నిండిపోయి ప్రత్యేకతను సంతరించుకుంది.

- అల్లూరు



ముగిసిన జిల్లా • వాలీబాల్ పోటీలు

కప్పరాళ్లతిప్ప బౌడన్‌పేట చర్చి క్రీడా మైదానంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీలకు నలుమూలల నుంచి 12 జట్లు హాజరు కాగా నెల్లూరు ఎన్టీఆర్ నగర్‌పై కొత్త బంగారుపాలెం విజయం సాధించింది. పీర్ల మోసే, సంపత్‌ల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కొత్త బంగారుపాలెంకు రూ. 10,116లు గెలుచుకుంది.

- బిట్రగుంట



మౌజైన్‌ను చంపిన • వారిని శిక్షించాలి

రాజమండ్రి లాలా చెరువు నూరానీ మసీద్‌లో నిద్రిస్తున్న మౌజైన్‌ను అతి కిరాతకంగా కర్రలతో కొట్టి చంపి ఖురాన్ పవిత్ర గ్రంథాన్ని తగులబెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని బోగోలులో ముస్లిం సోదరులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు నూరుద్దీన్, శాంతికి మార్గం ఇస్లాం వ్యవస్థాపకుడు జహీర్ మాట్లాడుతూ మసీద్‌లో కిరాతకంగా మానవత్వం మరిచి వృద్ధుడని కూడా చూడకుండా అమానుషంగా హత్య చేసిన మానవ మృగాన్ని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు ఐక్యంగా ఇటువంటి దురాగతాన్ని ఖండించాలన్నారు. వైద్యులు చంద్రశేఖర్, నాయబ్ రసూల్, గౌస్, మున్నీర్, ఉమ్మార్, సుభాని, రఫీ, మహ్మద్ ఉన్నారు.

- బిట్రగుంట

ఆంధ్రజ్యోతి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కోటమ్మకు విశేష పూజలు

కోట, డిసెంబరు 31: గ్రామ దేవత కోటమ్మకు ఆదివారం విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని పండితులు చందన, పుష్పాలంకారాలతో ఉంచారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు.



వృద్ధుల ఆశ్రమంలో కొత్త సంవత్సర వేడుకలు



దుప్పట్లు అందజేస్తున్న సీఐ సుబ్బారావు

గూడూరు, డిసెంబరు 31 : స్థానిక అశోక్‌నగర్‌లోని తిరుమల వృద్ధుల ఆశ్రమంలో జేవీవీ ఆధ్వర్యంలో సాయిరాం చారిటీస్ వృద్ధుల సమక్షంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. శామ్యూల్, రామ్మోహన్ దాతృత్వంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సీఐ మాట్లాడుతూ నిరాదరణకు గురైన వృద్ధులకు సంతోషాన్ని కల్పించేందుకు జేవీవీ ముందుకు వచ్చి ఈ తరహా కార్యక్రమాలను నిర్వహించడం వారిలో ఉత్సాహాన్నిస్తోందన్నారు. పేదలకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం కేకకట్ చేశారు. వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం. రవీంద్రబాబు, రాజేంద్రప్రసాద్, నాగరాజు, ఇబ్రహీం, భానుప్రకాష్ పాల్గొన్నారు.


నూతన సంవత్సర శుభాకాంక్షలు
మాదిరెడ్డి సుబ్బారెడ్డి
శ్రీ సుబ్రమణేశ్వరస్వామి దేవస్థానం
మాజీ ఛైర్మన్, మల్లాం.


నూతన సంవత్సర 2018 శుభాకాంక్షలు
కురుగొండ గ్రామ పంచాయితీ ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ఓజిలి మండల అధికారులకు,
ప్రజాప్రతినిధులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఏ. కార్తిక
ఆంధ్రజ్యోతి అభిమాని, ఓజిలి మండలం.


నూతన సంవత్సర శుభాకాంక్షలు
నూతన సంవత్సర శుభాకాంక్షలు...
పల్లేటి రమణయ్య


2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు
మేనకూరు గ్రామ పంచాయితీ మరియు
నాయుడుపేట మండల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు...
కట్టా భవానిశంకర్‌రెడ్డి
శ్రీమతి కట్టా విమల


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018
రాయపాటి వెంకటేశ్వర్లు
M.A., M.Ed.
అక్కగారిపేట, పెళ్ళకూరు (మం)


నూతన సంవత్సర శుభాకాంక్షలు
వాహన వినియోగదారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, నాయకులకు, అధికారులకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు...
శ్రీ వెంకటేశ్వర ఆటోఫైనాన్స్
అమరావతి హోటల్ ప్రక్కన,
నాయుడుపేట.
ప్రొ. బి.గోపాల్ సెల్: 9868588309


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు,
చిట్టమూరు మండల ప్రజలు,
స్నేహితులు, శ్రేయోభిలాషులు,
తోటి డాక్టర్లు, వైద్య సిబ్బందికి
ఇవే నా నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు...
డాక్టర్ పుచ్చలపల్లి లత
ఈశ్వరవాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
చిట్టమూరు మండలం.


నూతన సంవత్సర 2018 శుభాకాంక్షలు
చెంబేడు గ్రామ పంచాయితీ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
పెళ్ళకూరు మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
వేలూరు రమణయ్య
Ex.MPTC
చెంబేడు
వేలూరు భార్గవి
సర్పంచ్, చెంబేడు
పెళ్ళకూరు (మం)


2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ 786 రఫీ గారికి
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
గుంటమడుగు సుగుణమ్మ
వైయస్సార్‌సిపి మహిళా నాయకురాలు, నాయుడుపేట.


నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
సూళ్ళూరుపేట
నియోజకవర్గ
ప్రజలకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
వైయస్సార్‌సిపి
నాయకులకు,
కార్యకర్తలకు,
అభిమానులకు,
అధికారులకు
నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు...
గౌ॥శ్రీ కిలివేటి
సంజీవయ్య గారు
ఎమ్మెల్యే, సూళ్ళూరుపేట
వైయస్సార్‌సిపి తిరుపతి
పార్లమెంటు జిల్లా అధ్యక్షులు
కట్టా సుధాకర్‌రెడ్డి
వైయస్సార్‌సిపి
అధికార ప్రతినిధి,
మేనకూరు,
నాయుడుపేట


PVS హాస్పిటల్
ఆర్.టి.సి.బస్టాండ్ ఎదురుగా, శ్రీరామ్‌నగర్,
నాయుడుపేట. ఫోన్ : 08620-277007.
PVS హాస్పిటల్ ప్రత్యేకతలు:
అత్యవసర కేసులు
24 గంటలు చూడబడును.


నూతన సంవత్సర శుభాకాంక్షలు
మమత హాస్పిటల్
ఆంధ్రాబ్యాంక్ వెనుక, నాయుడుపేట,
నెల్లూరు-524126. ఫోన్ : 08623-248227

కావలి టౌన్



రాజమాతాదేవి మౌనవ్రత దీక్షాదారుల గ్రామోత్సవం

కావలిటౌన్, డిసెంబరు31: కావలి పట్టణంలో ఆదివారం రావూరు రాజమాతాదేవి, మౌన వ్రత మండల దీక్ష మాలాధారులు గ్రామోత్సవం నిర్వహించారు. పుల్లారెడ్డినగర్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నుంచి మాలాధారులు అమ్మవారి ఉత్సవ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి నామజపం చేశారు.

స్వచ్ఛభారత్ సభ్యుల శ్రమదానం

అల్లూరు, డిసెంబరు31 : అల్లూరు స్వచ్ఛభారత్ యూత్ సభ్యులు శ్రమదానం నిర్వహించారు. ఆదివారం ఉదయం అధ్యక్షుడు పీ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రధాన రహదారిలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి పాల్గొని శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే అల్లూరు పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా గ్రామం శుభ్రంగా ఉండాలనే ధృక్పదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇందులో భాగంగా తాను పాల్గొని శ్రమ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పీ కృష్ణయ్య, నారాయణరావు, వాసు, మల్లికార్జున, షేక్ నాయబ్, మల్లి, యానాదిశెట్టి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కావలిటౌన్, డిసెంబరు31: కావలి పట్టణ వాయునందన ప్రెస్‌వీధిలోని విశ్వబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో ఆదివారం ఆ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తియ్యబిండి బ్రహ్మానంద ఆచారి, సంఘ ప్రధాన కార్యదర్శి బిట్రగుంట సుబ్బనాచారి, గౌరవ అధ్యక్షుడు ఎంవీ శివకుమార్, వి శ్రీనివాసచారి, పి దుర్గాచారి, వి విద్యాసాగర్ ఆచారి, పి రమేషాచారి, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీబాత్ అమూల్యమైంది

కావలిటౌన్, డిసెంబరు31: ప్రధాని మన్‌కీబాత్ ప్రతి ఒక్క మాట అమూల్యమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుకూరి వెంకటసత్యనారాయణ పేర్కొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పెద్దపవని బస్టాండ్ వద్ద ప్రధాని మన్‌కీబాత్ కార్యక్రమాన్ని టీవీ ద్వారాజరిగిన ప్రదర్శన శిబిరంలో కందుకూరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు సీవీసీ సత్యం, మస్తాన్, కంచర్ల మురళీ, చెన్నా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ముందర పొట్టెమ్మకు పూజలు

కావలిరూరల్ , డిసెంబరు31: కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయతీలో వెలసి ఉన్న ముందరపొట్టెమ్మ, గంగమ్మకు ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నగారి పాలెంలోని మహాలక్ష్మమ్మ ఆలయంలో గురుస్వామి చీకుర్తి కోటయ్య ఆధ్వర్యంలో అయ్యప్పకు భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలను విద్యుద్దీపాలు, పచ్చతోరణాలతో ముస్తాబు చేసి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

బొల్లినేని పర్యటనను విజయవంతం చేయండి

కొండాపురం, డిసెంబరు31: మండలంలో పలు అభివృద్ధి పనుల శంఖస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ కన్వీనర్ బొట్లగుంట హరిబాబు ఆదివారం తెలిపారు. అలాగే మండల ప్రజలకు ఈసందర్భంగా ఆయన నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన సంవత్సర కోలాహలం



కళకళలాడుతున్న పండ్ల దుకాణం

కావలి, డిసెంబరు 31: నూతన సంవత్సర కోలాహలంతో కావలి పట్టణంలోని దుకాణాలు రద్దీగా ఉన్నాయి. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న సందర్భంలో ప్రజలు నూతన సంవత్సర కోలాహలంగా ఉన్నారు. ఈ సందర్భంగా పండ్లు, మిఠాయిలు, వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. ముఖ్యంగా యువత బాణసంచా కాల్చుతూ కేరింతలతో ఒకరికొకరు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కలిగిరి: ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలకు మండలంలోని పలుదేవాలయాలు ముస్తాబయ్యాయి. దేవాలయాలను విద్యుద్దీపాలతో అలకరించారు. దుకాణాలు కూడా కిక్కిరిసిపోయాయి.

దగదర్తి: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని దగదర్తి గ్రామ శక్తి పోలేరమ్మ దేవస్థానంతోపాటు దుర్గాభవానీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వారివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.